కర్నూలు । నంద్యాల
వార్త
7 ఆగస్టు, 2024 బుధవారం పేజీలు 4

# ఎవరికీ రికమెండేషన్ కుదరదు..

- ఎక్కడి వారు అక్కడే పనిచేయాల్సిందే....
- పేదలకు నాణ్యమైన వైద్యం అందాలి : ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**మిడుతూరు, ఆగస్టు06, ప్రభాతవార్త;** పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలని, ఎక్కడ పనిచేయాలని ఉత్తర్వులు ఉన్నాయో అక్కడే పని చేయాలి కానీ డిప్యూటేషననపైన ఇతర ప్రాంతాల్లో పని చేయాలని చూస్తే కుదరదని ఇక్కడ ఎవరి రికమెండేషన్ చెల్లవని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మిడుతూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆస్పత్రి అభివృద్ధిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిడుతూరులో ఇలాంటి అధునాతన ఆస్పత్రి రావడానికి కారణం గతంలో సీఎం చంద్రబాబునాయుడు, నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డిల కృషి ఫలితమే అన్నారు. ఆస్పత్రిలో ఇంకా ఏవైనా అదనపు సౌకర్యాలు కావాలంటే నా దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇక్కడ మంచి డాక్టర్లు వైద్య సిబ ంది ఉన్నారని ప్రజలు ఇలాంటి ఆస్పత్రులను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ ఆస్పత్రికి మరెన్నో సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా వైద్యులు సమస్యలపై వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందించారు. ఆస్పత్రిలో ఆర్వో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని, గైనకాలజిస్ట్, జనరలల్‌సర్జన్, హెడ్ నర్స్, స్టాఫ్ నర్స్ పోస్టుల భర్తీ, పోస్టుమార్టం గది, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వైద్యులు కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, గుండం శివరామిరెడ్డి, సర్పంచ్‌జయలక్ష్మమ్మ, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, తిరుపతి, శశరద, భరత్, సాయి సుధ, వైద్య సిబ్బంది సత్యనారాయణ, మాదన్న, శ్రీజ, మూర్తుజావలి, రత్నమ్మ, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ పథకాలను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి



**నంద్యాల, అగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి** రాష్ట్రంలో 5సంవత్సరాల పాలనలో వైసిపి ప్రభుత్వం మైనార్టి పథకాలను నిర్వీర్యం చేసి మైనార్టిలను దగా చేసిందని రాష్ట్రం ముస్లీం మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. 2014-2019టిడిపి ప్రభుత్వం పయాంలో రాష్ట్రంలోని మైనార్టిల సంక్షేమానికి ఎన్నో పథకాలను చంద్రబాబు ప్రభుత్వం అమలుచే చేసిందని అన్నారు. స్వర్ణయుగంగా టిడిపి ప్రభుత్వంలో మైనార్టిల సంక్షేమం సాగిందని 2019లో అదికారములోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం టిడిపి చేపట్టిన సంక్షేమ పథకాలను పూర్తిగా నిలిపి వేసి నిర్వీర్యం చేయడము రాష్ట్ర ప్రజలందరికి తెలిపిందేని పేరొక్కన్నారు. రాష్ట్రంలో 2011 జనాబా లెక్కలప్రకారము 43.46 లక్షల మంది మైనార్టిలు ఉన్నారని అన్నారు. ఇందులో ముస్లీంలు 36.18 లోలు క్రిష్టయన్లక 6.83 లక్షలు సిక్కులు 0.10లక్షలు బుద్దిస్టులు 0.04లోలు జైనులు 0.27 లక్షలు పార్సీలు 0.04లక్షలు ఉన్నారని అన్నారు., టిడిపి ప్రభుత్వం హాయంలో ప్రదానమంత్రి జన వికాస కార్యక్రమం సియస్‌ఎస్ కింద 60.40 బాగస్వామ్యంలో బాగంగా రూ 447.06 కోట్లు మంజూరు కాగా రూ 93.67కోట్లతో 77ప్రాజెక్టులను చేపట్టడము జరిగిందన్నారు. ఇందులో 10 జూనియర్ కళాశాలలు 9ఐటిఐ కళాశాలలు 5పాలిటెక్నికల్ కాలేజిలు 18రెసిడిఎన్సీ కాలేజిలు35హాస్టలు మంజూరు చేయడము జరిగిందన్నారు. ఇందులో 16 ప్రాజెక్టులు పూర్తయ్యాయని 13నిర్మాణములో ఉన్నాయని 43 ప్రారంభం కాలేన్నారు. వైసిపి ప్రభుత్వం అదికారములోకి వచ్చాక పెండింగు పనులు పూర్తిగా గాలికి వదివేసి పన్నులన్నింటిని నిలిపి వేవారని ద్వజమెత్తారు.విజయవాడలో రూ 80కోట్లతో టిడిపి ప్రభుత్వం హాజ్ భవనాన్ని మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం హాజ్ భవన నిర్మాణాన్ని అసలు పట్టించుకోలేదన్నారు. ఉర్దూ భవనాలు ఫాదిఖానాలు నిర్మాణాని టిడిపి ప్రభుత్వం 342 ప్రాజెక్టులు మంజూరు చేశామని 196 పూర్తయ్యాని 146 ప్రాంభం కాలేదని 83.15కోట్లు మంజూరు చేయడము జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం కేవలము 46 ప్రాజెక్టులు మంజూరు చేసి 2ను మాత్రమే పనులు పూర్తిఅయిన్నప్పటికి టిడిపి ప్రభుత్వం చేపట్టిందన ఒన ఒకే ఒక్క కారణంతో సియంగా తన సొంత జిల్లా కేంద్రంలో జగన్ మాజ్ భవన నిర్మాణాన్నఇ పూర్తి చేయక పోవడము సైకో పాఇలనకు అద్దం పట్టిందన్నారు. గుంటూరులో క్రిష్టయన భవనాం నిర్మాణ కోసం రూ 16కోట్లు మంజూరు చేసి రూ 10కోట్లతో 50శాతము పనులు టిడిపి ప్రభుత్వం పూర్తి చేస్తే వైసిపి ప్రభుత్వం అ పనులను పూర్తిగా నిలిపివేసిందని విమర్శించారు. రాష్ట్రంలో 648 వక్స్ ఇన్ని ట్యూషన్స్ నిర్మాణాలు మరమ్మత్తుల కోసం రూ 57.58 కోట్ల పనులుచేపట్టి 60శాతము పనులు పూర్తి చేయడము జరిగిందని మూడు షాపింగ్ కాంప్లెక్సు లను రూ 1.55కోట్లతో చేపడము జరిగిందని తెలిపారు. ఈ సీ ్రంల పనులన్నింటిని వైసిసి ప్రభుత్వం పూర్తిగా డిస్కంటిన్యూ చేసిందని ఫరూక్ విమర్శించారు. రాష్ట్రంలో గ్రాంట్ రూపంలో 2014-2019 కాలంలో 977 చర్చిల నిర్మాణానికి రూ 70.36కోట్లు నిదులు మంజూరు చేసి 377 పనులుపూర్తి చేయడం

2లో

# శ్రీశైలం ఇంజనీరింగ్ విభాగంపై.. నిఘా ఏది..!?

: నామినేషన్,కొటేషన్‌ల పనుల్లో అక్రమాలు...?
: రికార్డులు తనిఖీలు చేస్తే గుట్టురట్టు...!









శ్రీశైలం ఇంజనీరింగ్ విభాగంపై విజిలేన్స్,ఏసిబి నిఘా ఏది అంటున్నారు మల్లన్న భక్తులు.దేవస్థానం ఇంజనీరింగు విభాగంలో కొందరు అధికారులు నామినేషన్‌లు,కొటేషన్‌ల పేరుతో పనులు చేప్పటి అక్రమాలకు తేరలేపారన్నా విషాయాలు సిబ్బందిలో గుసగుసలు వినబడుచున్నాయి.శ్రీశైలంలో జరిగే పర్వదినాల ఏర్పాట్ల సాకుతో పెద్ద మొత్తంలో ఇంజనీర్లు సోమ్ము చేసుకున్నారన్నా ఆరోపణలు కూడ వెల్లువెత్తుతున్నాయి. శ్రీశైల మల్లన్న సోమ్ము చాకచక్యంగా జేబులు నింపుకునేందుకు తమ తెలివితేటలను ప్రదర్శిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కంచే చేను మేస్తుందన్న సామేతలా ఇంజనీర్లు గప్‌చుప్‌గా తమ బందు బలగం పేరుతో కూడా పనులను నిర్వహిస్తూ వారి పనివారు కానిస్తూ,నక్కవినయం ప్రదర్శిస్తున్నారన్నా వాదనలు కూడా క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు06,ప్రభాతవార్త** తీగా లాగితే డొంక కదిలింది అన్న చందంగా ఇంజనీరింగు విభాగంలో ఒక్కోక్కటిగా గుప్పుమంటున్నాయి. ఈ లోగుట్టు మంత్రంకు ఇంజనీరింగు అధికారులు తమ కనుసన్నల్లో స్థానిక గుత్తేదారులను ఉంచుకోని గుట్టు బయట పడకుండా తమపనులు చక్కబెట్టుకుంటున్నారని చర్చానీయాంశంగా మారింది.శ్రీశైలక్షేత్రంలో ఏ అభివృద్ధి పనులు జరగాలన్నా తమ మాటా జవాదాటని వారికి,తమ గుట్టు ఎక్కడ విప్పనివారికి మాత్రమే ఈ పనులు దక్కుతుంటాయని వాదనలు వినబడుచున్నాయి. నామినేషన్లు,కొటేషన్‌ల పేరుతో కొట్లాది రూపాయాల పనులు ఇంజనీరింగు అధికారులు నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం. నామినేషెన్,కొటేషెన్లపై వర్కులు చేసేందుకు కమీషనర్ అనుమతులు ఏమైన ఉన్నాయా...? ఉంటే నియమనిబందనలు ఎంత వరకు ఉన్నాయి...?ఇప్పటి వరకు ఇంజనీరింగు అధికారులు ఎన్ని పనులు నిర్వహించారు...? బిల్లుల పేరుతో ఎంత నిధులను డ్రా చేసుకున్నారు...?గత ఈఓ కాలం నుండి ఈ విధంగా చేసిన పనులేన్ని అనే అంశాలపై విజిలేన్స్,ఏసిబి అధికారులు ఇంజనిరింగ్ విబాగంలో ఏంబి రికార్డులను పరిశీలిస్తే మరిన్ని లోతైన అంశాలు వెలుగు చూస్తాయని మల్లన్న భక్తులు కోరుతున్నారు.

# అమ్మపాలు..అమృతమే..!

- తల్లిపాలతో బిడ్డకు ఎంతో మేలు..
- నవజాత శిశువుకు సరైన పోషకాహారం..
- మాతాశిశు బంధాన్ని బలపరిచే మహత్తర మార్గం..
- తల్లి రోగాల నుంచి విముక్తి.. శిశువుకు మెండైన రోగ నిరోధక శక్తి
- ఆధునిక కాలంలో తల్లిపాలు కరువవుతున్న బిడ్డలు..
- బిడ్డలకు అమృతం అందించండి..



**కోసిగి, ఆగస్టు 6, ప్రభాతవార్త** “అమ్మంటే ప్రేమకు ప్రతిరూపం..అమ్మపాలు బిడ్డకు జీవితాంతం రక్షణ కవచం.. తల్లిపాలు ఎక్కువగా స్వీకరించిన వారు రోగనిరోధక శక్తి అధికంగా కలిగి ఉండి జీవితాంతం అనారోగ్యానికి లోనయ్యే అవకాశం తక్కువగా కలిగి ఉంటారు.. దీంతో పాటుతల్లిపాలు తీసుకోవడం వలన మెదడు చక్కగా ఎదిగి అత్యంత మేథాశక్తి కలిగి ఉంటారని పరిశోధనలో వెల్లడైంది.. వీటన్నింటిని మించి తల్లిపాలు ఇవ్వడం వలన మాతాశిశువుల బంధం ధృఢంగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెప్పే మరొక అద్భుతమైన అంశం..ఇదివాస్తవం కూడా..మారుతున్న ఆధునిక కాలంలో తల్లి తన పాలు ఇస్తే అందం తగ్గిపోతోందన్న అపోహతో కొంతమంది మహిళలుబిడ్డలకు తల్లిపాలు ఇవ్వడం లేదు.. అయితే తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి కూడా ఎంతో మేలు జరుగుతుందని వైద్యులు స్పష్టం చేస్తుండడం గమనార్హం..దీంతో ఆగస్టు మొదటి వారం నుండి జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ ఆసుపత్రిలలో , ప్రైవేట్ ఆస్పత్రులల్లో కూడా తల్లిపాల వారోత్సవాలు ముమ్మరంగా జరుగుతున్నాయి”..తల్లిపాలు శిశువులకు అమృతంతో సమానం..ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం..నవజాత శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం, రోగ నిరోధక శక్తిని ప్రసాదించే దివౌషధం..ఎతో విశిష్టత కలిగిన తల్లిపాలను ఎంత వయసు వచ్చే దాకా బిడ్డకు ఇవ్వాలి..రోజుకు ఎన్నిసార్లు ఇవ్వాలి..తల్లిపాలు పుష్కలంగా ఉండాలంటే ఏం తినాలి.. ముర్రుపాలు ఎప్పుడు పట్టాలి..తదితర అంశాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన అవసరం..

**తల్లిపాల విశిష్టత:**
బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపు ముర్రుపాలు పట్టాలి. బిడ్డను వ్యాధుల నుంచి రక్షించే ఖనిజాలు, మాంసకృత్తులు, విటమిన్-ఎ ఆ పాలల్లో సమృద్ధిగా ఉంటాయి..ముర్రుపాలు బిడ్డకు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తాయి..తల్లిపాల వల్ల బిడ్డకు మల విసర్జన సులభంగా అవుతుంది..తల్లిపాలు తాగించడం వల్ల బిడ్డకు-తల్లికి చక్కటి అనుబంధం ఏర్పడుతుంది..వ్యాధుల బారి నుంచి శిశువులను తల్లిపాలు రక్షిస్తాయి..తల్లిపాల వల్ల పోషకాహార లోపాలు తగ్గి 15 శాతం శిశు మరణాలు తగ్గించవచ్చని, వారిలో మేథాశక్తి పెరుగుతుందని పరిశోదనల్లో తేలినట్లు పరిశీలకులు తెలుపుతున్నారు.. బిడ్డ కోరుకున్న ప్రతిసారీ ఎంతసేపు తాగితే అంతసేపు తల్లిపాలు తాగించాలి..

**తల్లికి కలిగే ప్రయోజనాలు:** బిడ్డకు తల్లి పాలివ్వడం వల్ల ఆరు నెలల్లోపు గర్భం దాల్చే అవకాశం ఉండదు. ఇది సహజ కుటుంబ నియంత్రణ పద్ధతిగా ఉపయోగపడుతుంది..బిడ్డకు స్థన్యమివ్వడం వల్ల తల్లికి రొమ్ము, గర్భ సంచి, అండాశయంలు క్యాన్సర్‌లు వచ్చే అవకాశం తక్కువని కొన్ని సైన్స్ అధ్యాయనాలు చెపుతున్నాయి..ప్రసవ సమయంలో స్థిరత్వం కోల్పొయిన గర్భసంచి పూర్వస్థితికి వచ్చి రక్తస్రావం తగ్గుతుంది..తల్లిపాలు పుష్కలంగా రావాలంటే గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి..పాలు, చేపలు, గుడ్లు, తాజా కూరగాయలు, పండ్లు తగిన మోతాదులో తీసుకోవాలి..

**తల్లిపాల వారోత్సవాలు ఎందుకంటే:** తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డలు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్న ఉద్దేశ్యంతో.. వరల్డ్ అలయెన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ యాక్షన్(వాబా) అనే సంస్థ పర్యవేక్షణలో ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో), యునిసెఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలకు అనుబంధంగా..ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలను ఏటేట ఆగస్టు మొదటి వారంలో నిర్వహిస్తున్నారు. తల్లిపాలను ముఖ్యంగా బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలను ఎందుకు పట్టించాలనే అంశంపై ఏటా అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

# రాకపోకలకు తీవ్ర ఆటంకం..!

- ఆ రోడ్డుపై ప్రయాణం కత్తి మీద సాము లాంటిదే....
- ఆర్అండ్‌బి అధికారులు స్పందించాలంటూ వాహనదారుల డిమాండ్





**గడివేముల, ఆగస్టు06, ప్రభాతవార్త;** గత నాలుగైదు రోజుల క్రితం కురిసిన వర్షం, ఈదురుగాలులకు గడివేముల మండలంలోని కొరపోలూరు గ్రామం నుంచి రేగడగూడూరు వెళ్లే రహదారిలో బిలకలగూడూరు బాట సమీపంలో నడిరోడ్డుపై వేపచెట్టు విరిగి పడింది. వేపచెట్టు విరిగిపడడం వల్ల రహదారిపై ఉన్న కాస్త స్థలంలోనే బస్సులు సైతం వెళ్తున్నాయని, ప్రయాణికులతో వెళ్తున్న బస్సులు ఏదైనా ప్రమాదానికి గురైతే పరిస్థిఇ ఏంటని, అటుగా బస్సులు వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి నెలకొందని ప్రజలు పేర్కొంటున్నారు. అసలే రోడ్డు అంతా బాగాలేదని, గడివేముల నుంచి రేగడగూడూరు వరకు ప్రయాణం నరకప్రాయంగా మారిందన్నారు. రోడ్డుపై ఎక్కడ చూసినా గుంతలు ఉన్నాయని, ఎదురెదురుగా బస్సు ట్రాక్టర్ ఒకే సమయంలో వచ్చినా కూడా సైడ్ తీసుకోలేని పరిస్థితి నెలకొంది. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు దాదాపు అటు ఇటు సగభాగం వరకు రోడ్డుపైకి పెరిగాయని వాటిని వెంటనే తొలగించి ప్రయాణికులకు, వామన దారులకు ప్రయాణం సాఫీగా సాగేవిధంగా చూడాలని ఆర్అండ్‌బి అధికారులను వాహనదారులు కోరుతున్నారు. వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# పెద్దాయనపై నిందలు.. సహించం

- బ్లుమీడియా ప్రచారాలపై భగ్గుమన్న లద్దగిరి ప్రజలు
- ఉనికి చాటుకునేందుకే కోట్లను టార్గెట్ చేసిన వైసీపీ



**కోడుమూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త ః** అందరికీ పెద్దదిక్కు .. కష్టమొచ్చినా ... నష్టమొచ్చినా.. అంతామాకు పెద్దదిక్కుగా ఉన్న .. పెద్దాయన అయిన డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిపై నిందలు మోపడం సహించమని లద్దగిరి గ్రామ ప్రజలు ఆగ్రహావేశాలకు లోనయ్యారు. మచ్చలేని కుటుంబం నుంచి వచ్చిన వారస్సుల రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలకు దిగడం సిగ్గుచేటన్నారు. మంగళవారం ఒక బ్లూమీడయాలో కోట్లపై తప్పుడు ప్రచారాలు చేసిన వాటిపై గ్రామస్థులంతా తీవ్రస్థాయిలో ఖండించారు. గత నాలుగు నెలల కిందట గ్రామంలో జరిగిన గొర్రెల దొంగతానాలపై పట్టుబడిన సంఘటనపై పెద్దాయన అయిన కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని బాదిత కుటుంబాల వారు ఆశ్రయించారు. ఈ దొంగతనాలకు పాల్పడిన వారిపై పోలీసు కేసులు లేకుండా వారిని వారించి న్యాయం చేయాలని కోరినట్లు గొర్రెల కాపరులు,గొర్రెల దొంగల తల్లీదండ్రులంతా కోట్ల దగ్గర పెట్టి పంచాయితీ చేశారు. ఆ రోజును పెద్దాయన చేసిన పంచాయతీపై నేడు ఆ పంచాయతీ సంఘటనపై బ్లూమిడియాలో అసత్యపు ప్రచారాలు చేయడంపై వారంతా భగ్గుమన్నారు. ఈ ప్రాంతంలో తమకు తమ గ్రామానికి పెద్ద దిక్కుగా ఉన్న కోట్లపై ఇలాంటి తప్పుడు ప్రచారాలకు పూనుకుంటే .. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే తమకు దిక్కుగా ఎవ్వరు ఉంటారని వారు మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలకు దిగే బ్లూమిడియాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరారు.

**వైసీపీ కుట్ర రాజకీయాలకు కులాల మధ్య చిచ్చు పెట్టడం సరైంది కాదు ః** లద్దగిరిలో ప్రజలంతా ఒక కుటుంబ సభ్యులుగా ఉన్న గ్రామంలో వైసీపీ పార్టీ కులాల రాజకీయ కుట్రలకు దిగడం సరైంది కాదని కోడుమూరు మండల వాల్మీకుల సంఘం నాయకులు కోడుమూరు ఎం.రాముడు,గోరంట్ల తిరుమల నాయుడు, పరమేష్, అమడగుంట్ల వెంకటేశ్వర్లు అన్నారు. వైసీపీ ఉనికి కోసమే వైసీపీ పార్టీ కోట్లను టార్గెట్ చేసిందని ఆరోపించారు. కోట్లను రాజకీయంగా దెబ్బతీసేందుకే ఇలాంటి ప్రచారాలకు దిగుతున్నారని, వీటిని ్నటికీ బ్లూ మిడియా ద్వారా ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. గత నాలుగు నెలల కిందట గ్రామస్థుల సమస్యపై అందరికీ న్యాయం చేసిన కోట్లపై తప్పుడు ప్రచారాలకు దిగినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో వైసీపీ పార్టీ తుడుచుకొట్టుకొని పోయిందని, భవిష్యతలో ఆ పార్టీ బలోపేతం అయ్యే పరిస్థితిలో లేదని, అందుకే ఇలాంటి తప్పుడు ప్రచారాలకు బ్లు మిడియాను వేదికగా చేసుకొనే ప్రయాత్నాలు చేసినా కోట్ల ఉనికి ఎన్నటికీ దెబ్బతీయ లేరని స్పష్టం చేశారు.

# 883 అడుగులుగా.. శ్రీశైలం రిజర్వయర్..!



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు05, ప్రభాతవార్త** శ్రీశైలం నీలం సాగర్ డ్యాం నీటిమట్టం బుదువారం సాయంత్రం 6గంటల సమయానికి 883.20 అడుగులుగా ఉండగా నీటి నిల్వ సామర్థ్యం 205.6627 టియంసిలుగా నమొదు అయింది.ఎగువ జూరాల నుండి స్పిల్‌వే ద్వారా 2,38,276 క్యూసెక్యులు,విద్యుత్‌ఉత్పత్తి ద్వారా 22,467 క్యూసెక్యులు,సుంకేసుల నుండి 60,354 క్యూసెక్యు నీరు,మొత్తం శ్రీశైలం జలాశయంకు ఇన్‌ఫ్లోగా 3,21,097 క్యూసెక్యుల నీరు వచ్చిచేరుతుంది.ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకోక్క క్రస్ట్‌గేటు 12 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 3,11,790 క్యూసెక్యూల నీటిని,కుడిగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 22,406 క్యూసెక్యుల నీరు,ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 37,857 క్యూసేక్యుల నీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది.శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతున్న ఇన్‌ఫ్లో స్వలంగా తగ్గుముఖం పట్టింది.



## అన్యాక్రాంతమైన దళితుల భూములను.. పరిశీలించిన ఎమ్మెల్యే

: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి దస్తగిరి,
: కోడుమూరు తెదేపా ఇంచార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి



**కర్నూలు రూరల్,ఆగస్టు 6,ప్రభాతవార్త** కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం మునగాలపాడు గ్రామం పంపుహౌజ్ వద్ద అన్యాక్రాంతమైన దళితుల భూములను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కోడుమూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ విష్ణువర్ధన్‌రెడ్డిలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు చెందిన పట్టా భూములను గత ప్రభుత్వ రాజకీయ నాయకులు,ప్రభుత్వ అధికారులు కలిసి కుమ్మకై రియల్ ఎస్టేట్ వ్యాపారులకి అప్పజెప్పారన్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కాంపౌండ్ వాల్ నిర్మించడం వల్ల కెసి కెనాల్ ద్వారా ప్రవహించే నీరు లీకై పంట భూములలోకి చేరి పంటలు దెబ్బతింటున్నాయన్నారు. దీంతో గ్రామ రైతులు,ప్రజలు తమను ఆశ్రయించడంతో భూములను పరిశీలించడం జరిగిందన్నారు. అధికారులతో మాట్లాడి రైతులకి న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గిప్సన్,సుంకన్న,అయ్యన్న,రైతులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో.. అన్నదాన సత్రం పునప్రారంభం

**బేతంచెర్ల, ఆగస్టు6, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయ సమీపంలో స్వర్గీయ డాక్టర్ బుగ్గన శివశంకర్‌రెడ్డి పేరు మీద నిర్వహిస్తున్న అన్నదాన సత్రాన్ని మంగళవారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్‌రెడ్డి పున:ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదాయశాఖ సంబంధిత సత్రం దేవాదాయశాఖకు చెందుతుందని ప్రైవేట్ వ్యక్తులు నిర్వహించేందుకు అనుమతులులేవని నిలిపివేయడంతో నిర్వాహకురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి కోర్టుకు వెళ్లడం జరిగింది. అనేక కారణాల వల్ల చాలా కాలంగా పున:ప్రారంభంకాని అన్నదాన సత్రం ఎట్టకేలకు నిర్వాహకురాలికే కోర్టు తీర్పు రావడంతో ఎమ్మెల్యే పున:ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షురాలు, అన్నదాన సత్రం నిర్వాహకురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, బుగ్గన మాధవీరెడ్డి, టీడీపీ నాయకులు బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, యల్ల నాగయ్య, ఎండూరి మహేష్, ఉన్నం చంద్రశేఖర్, పోలూరు రాఘవరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శిశువు పుట్టిన మూడు గంటలకే.. గుండె అపరేషన్

- తల్లికడుపులోనే శిశువుకు గుండెసమస్య గుర్తింపు
- పుట్టిన మూడు గంటలకే బెలూన్ యాంజియోప్లాస్టి
- అరుదైన ప్రొసిజర్‌తో ప్రాణాలు కాపాడిన వైనం
- కర్నూలు కిమ్స్ కడల్స్ఆసుపత్రి వైద్యుల ఘనత



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 6, ప్రభాతవార్తః** సాధారణంగా పిల్లలు పుట్టిన మాత్రమే ఏమైన ఆరోగ్య సమస్యలు బయటపడతాయి. కానీ పుట్టకముందే సమస్యను గుర్తించడం ఆ సమస్యను పరిష్కరించడం చాల అరుదు. ఒకవేళ అలా ముందుగా గుర్తించలేకపోతే పుట్టిన కొద్ది సమ యానికి పిల్లలకు పరిస్థితి భాగ విషమించి వైద్యం అందించేలోపు ప్రాణపాయం సంభవించేప్రమాదం కూడ ఉంటుంది. ముందుగా గుర్తించడం వల్ల సమయానికి వైద్యం అందించి ప్రాణాలు కాపాడ గలరు. సరిగ్గా అలాంటి ఘటనే కర్నూలు కిమ్స్ కడల్స్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఆసుపత్రికి చెందిన ప్రముఖ చిన్న పిల్లల గుండె వైద్యులు డా.కె మహమ్మద్ ఫరూక్ తెలిపారు. కర్నూలుకు చెందిన ఓ మహిళ గర్భవతిగా ఉండగా నెలలు నిండిన తరువాత బయట ఆసుపత్రిలో స్కాన్ చేయించినప్పుడు శిశువు గుండెలో ఏదో సమస్య ఉన్నట్లుగా అనుమానించారు. అక్కడి నుండి వారు కిమ్స్ కడల్స్ ఆసుపత్రికి పంపారు. ఇక్కడ శిశువుకు గర్భంతో ఉండగా "2డి-ఇకో" స్కానింగ్ తీసి చూడగా బృహధమని ద్వారం సన్నబడి రక్తసరఫరా సరిగా జరగడం లేదని అందువల్ల గుండెపనితీరు దారుణంగా దెబ్బతిందని తెలిసింది. అప్పటికే మహిళకు నెలలు నిండడంతో ముందు జాగ్రత్తగా సిజెరియన్ చేసి బయటకు తీశా. పుట్టిన వెంటనే బాబును వెంటిలెటర్ మీద పెట్టి మరోసారి "2డి-ఇకో" స్కానింగ్ ఇతర పరీక్షలు చేశాం. ముందు అనుకున్నట్టుగానే గెండెలో అతిపెద్ద ధమని అయిన బృహధమని ముఖద్వారం సన్నబడి దాదాపుగా మూసుకుపోయింది. దానివల్ల గుండె నుండి శరీర అవయవాలకు రక్త సరఫరా సరిగ్గా జరగని పరిస్థితి ఏర్పడి దానివల్ల గుండె సరిగా పనిచేయడం లేదని గుర్తించాం. బాబు పుట్టిన మూడు గంటలకు బెలూన్ యాంజియోప్లాస్టి చేయాలని నిర్ణయించాం. ఇంత చిన్న పిల్లలకు ఇలాంటి ప్రక్రియలు చేయడం అరుదైతే. పుట్టడానికి ముందే గుర్తించి చేయడం మరీ అరుదు. అత్యంత జాగ్రత్తగా బెలూన్ యాంజియోప్లాస్టీ చేయడంతో గెండె సాధారణంగా పనిచేయడం ప్రారంభించింది. ఈప్రొసిజర్ చేయకపోయి వుంటే బాబుకు గుండె నుంచి ఇతర శరీర భాగాలకు రక్తం సరఫరా అయ్యేది కాదు. దానివల్ల మరింత సంక్లిష్టమైన సమస్యలు వచ్చేవి. ఈశస్త్రచికిత్సను నియోనటాల జిస్టు డా.భరత్‌రెడ్డి, డా.రచన, గైనకాలజిస్టు డా.కుసుమ, కార్డియాక్ అనెస్థిషియా నిపుణురాలు జోష్న సమన్వయంతో చేశాం. పుట్టకముందే గుర్తి ంచడం వల్ల ఎలాంటి ఇబ్బందిలేకుండా బాబును కాపాడగలిగాం. తరువాత కూడ రెండుమూడేళ్ళ పాటు ఫాలోఅప్‌చేయిస్తు ఎప్పటికప్పుడు పరీక్షించు కోవాలి. రెండుమూడేళ్ళ తరువాత కూడ అవసం మైతే మరోసారి బెలూన్ యాంజియోప్లాస్టీ చేయాల్సి రావోచ్చు. తల్లిదండ్రులకు ఈమేరకు జాగ్రత్తలు చెప్పి బాబును నాలుగు రోజుల తరు వాత డిశ్చార్జీ చేశామని ఆయన వివరించారు.

# మైనార్టీ పథకాలను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి ) :
జరిగిందని ఇందు కోసం రూ 56.55కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మిగిలిన పనులను చేపట్టకుండా వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిలిపి వేసి మైనార్టి సంక్షేమాన్ని గాలికవ వదలి వేసిందని విమర్శించారు మైనార్టిను అర్థికంగా నిలదోక్కుకునెలా చేసేందుకు బ్యాంకు లింకేజి ద్వారా రాయితీతో కూడిన వివిద స్కీములను టిడిపి ప్రభుత్వం ప్రవేషపెట్టి 48892 మంది లబ్దిదారులకు రూ 578.44 కోట్ల లబ్ది చూకూర్చిడం జరిగిందన్నారు. మైనార్టిలకు శిక్షణ ఉపాది కల్పన కింద 41088 మంది లబ్ది దారుకలు రూ 53.89 కోట్లు ఖర్చు చేశామని ఫ్టేస్మెంట లింక్ కింద క్రిష్టయన్ ,మైనార్టిలలకు స్వయం ఉపాది శిక్షణకు 2814 మంది లబ్దిదారులకు రూ 0.95 కోట్లు టిడిపి ప్రభుత్వం 2014-2019లో ఖర్చు చేయగా ఈ స్కీంలని న్నంటిని కూడా దర్మార్గపు వైసిపి ప్రభుత్వం డిపస్కంటిన్యూ చేసిందని అన్నారు.రాష్ట్రంలో వక్స్ అస్తుల పరిరక్షణ కోసం చంద్రబాబు సియంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని చెప్పారు. ఐదేళ్ల వైసిపి పాలనలో సైకో జగన నాయకత్వంలో రాష్ట్రంలోనే మైనార్టిలందరూ తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని మైనార్టి సంక్షేమ పథకాలు అన్ని నిర వ్యర్యం అయ్యాయని అన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వలో మైనార్టిల సంక్షేమం కోసం అవసరమైన అన్ని సంక్షేమ పథకాలు అమలు కోసం వడివడిగా టిడిపి జనసేన బిసేపి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మైనార్టి సంక్షేమ న్యాయశాఖ మంత్రి యన్‌యండి ఫరూక పేర్కొన్నారు.

# రైతులకు తక్షణమే రూ.20వేలు చెల్లించాలి -ఏపి రైతుసంఘం

**వెల్దుర్తి,ఆగస్టు,ప్రభాతవార్త :** రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రూ.20వేల రుపాయలను తక్షణంగా చెల్లించాలని ఏపి రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పంపన్నగౌడ్,సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ అన్నారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం వారు ఏపి రైతుసంఘం నాయకులు,రైతులతో సమావేశమయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అప్పులబాధలు తాళలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ తరహా ఏపిలోనూ రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఏపి రైతుసంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా డి.రాజు,ఉపాధ్యక్షులుగా సాంబశివుడు,సహాయకార్యదర్శులుగా దస్తగిరి,వెంకటేశ్వర్లు,కోశాధికారిలుగా పెద్దయ్య,ఆంజనేయులు,కమిటీ సభ్యులుగా అయ్యస్వామి,నాగరాజుతో పాటు 11 మందిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ,ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భూమి యజమానులను ఆదుకోవాలి

**వెల్దుర్తి,ఆగస్టు6,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని మల్లెపల్లి పంపింగ్ స్టేషన్ వద్ద హంద్రీనీవా కాలువకు గండి పడడంతో వందల ఎకరాల భూమి కోతకు గురి కాగా ఆ భూమిని మంగళవారం సిపిఎం జిల్లా కమిటీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్,జిల్లా కార్యవర్గసభ్యులు రాధాక్రిష్ణ,రామక్రిష్ణ,జిల్లా కమిటీ సభ్యులు గురుశేఖర్,నగేష్‌లు మాట్లాడుతూ ఆదివారం అర్ధరాత్రి గండిపడితే అధికారులు మేలుకోకపోవడం బాధ్యతరాహిత్యమని విమర్శించారు.హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు నిర్లక్ష్యంతో వ్యవసాయ భూమి కోతకు గురై పంటనష్టం జరిగిందన్నారు.దాదాపు 3నుంచి 4 అడుగుల లోతుగా భూమి కోతకు గురైందన్నారు.పంటను నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాకలెక్టర్ కోతకు గురైన ఈ భూమిని పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలుగోట్లలో వర్షం కోసం ముస్లింసోదరుల ప్రార్థనలు

**వెల్దుర్తి, ఆగస్టు6, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కలుగోట్ల గ్రామంలో గత 3 రోజులుగా ముస్లింసోదరులు వర్షం కోసం గ్రామ పొలిమేరలకు వెళ్లి నమాజ్ చదివి దువా చేశారు.మంగళవారంతో వారు చేస్తున్న ప్రార్థనలు 3వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ పొలిమేరలకు వెళ్లి ఇలా నమాజ్,దువా చేస్తే వర్షం పడుతుందన్నారు.వానలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.మూగజీవాలకు త్రాగునీరు సైతం ఇబ్బంది వస్తుందన్నారు.

# హాస్టల్‌కు రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలి

**ఆదోని రూరల్,ఆగస్టు 6,ప్రభాతవార్త**

పట్టణంలో బాలికల హాస్టల్‌కు రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ అన్నారు. మంగళవారం డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ధర్నా నిర్వహించి అనంతరం కళాశాల ఇంచార్జ్ బాలస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఉదయ్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల నుండి రూ.1800లు ఫీజులు వసూలు చేసి హాస్టల్‌కు రెగ్యులర్ వార్డెన్ లేకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా రెగ్యులర్ వార్డెన్‌ను నియమించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు నవీన్,నరసింహులు,వినీల్,రాజేష్,విక్రమ్,హనుమేష్,వీరభద్ర తదితరులున్నారు.

# రైతులకు ఖచ్చితంగా రశీదు ఇవ్వాలి

**- ఏడీఏ రాజశేఖర్**

**నంద్యాల టెక్కె, 06 ఆగష్టు, ప్రభాతవార్త:** నంద్యాల మండల పరిధిలోని ఎరువులు, పురుగుల మందుల దుకాణ యజమానులు కొనుగోలు చేసిన ఎరువులు, మందులకు ఖచ్చితంగా రైతులకు రశీదు ఇవ్వాలని నంద్యాల వ్యవసాయ సహాయ సంచాలకులు దార రాజశేఖర్ సూచించారు. మంగళవారం మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు ఆధ్వర్యంలో ఎరువులు, పురుగుల మందుల దుకాణ యజమానులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏడీఏ రాజశేఖర్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో సీజన్‌లో కాల్వలకు నీరు సమృద్ధిగా రావడంతో రైతులు అన్ని రకాల పంటలు వేస్తున్నారని రైతులకు అవసరమైన ఎరువులు మాత్రమే విక్రయించాలని అనవసరమైన ఎరువులు, మందులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయకూడదని డీలర్లను హెచ్చరించారు. డీలర్లు వారికి కావాల్సిన ఎరువుల జాబితాను ముందుగానే తెలియజేస్తే ఎరువుల వ్యాగన్లు వచ్చినప్పుడు ఎరువులను కేటాయిస్తామని తెలిపారు. ఎరువుల కొరత సృష్టించి అధిక ధరలకు ఎరువులను విక్రయించరాదని, అలాగే పురుగు మందుల దుకాణాల యజమానులు ప్రభుత్వ అనుమతులు పొందిన వాటినే విక్రయించాలని లేనిచో వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఏఓ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి ఒక డీలరు 5వ తేదిలోపు స్టాక్ జాబితాను కార్యాలయానికి పంపాలని, ప్రతి డీలరు లైసెన్స్‌లో పొందుపర్చిన ఎరువులను మాత్రమే విక్రయించాలని తెలిపారు. ఈసమావేశంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎరువులు, పురుగు మందుల దుకాణ యజమానులు పాల్గొన్నారు.

# వసుధ ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం

**- టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య**

**బనగానపల్లెరూరల్, ఆగస్టు6, ప్రభాతవార్త:**



వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ఆరోగ్యం సరిగాలేని పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకునే స్థోమతలేక ఇబ్బందులు పడుతున్న వారికోసం వసుధ ఫౌండేషన్‌ను స్థాపించి తద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం వసుధ ఫౌండేషన్ సహకారంతో టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్య ఆధ్వర్యంలో యాగంటిపల్లె టీడీపీ నాయకులు బండి మౌలీశ్వరరెడ్డి మరియు మల్లేశ్వరరెడ్డి, మీరాపురం గోపాల్‌రెడ్డిల చేతుల మీదుగా లబ్దిదారులకు రూ.30వేలు విలువచేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట రామరాజు పేద ప్రజలకు అందిస్తున్న సహకారాన్ని మరువలేనిదని వారి సేవలు చిరస్మరణీయమన్నారు. అదే విధంగా వసుధ ఫౌండేషన్ సహకారంతో కరోనా కష్టకాలంలో కూడా ఎన్నో ఆర్థికపరమైన సేవలను అందించడం జరిగిందన్నారు. అలాగే పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులతోపాటు ఉపకారవేతనాలు కూడా అందించడం జరిగిందన్నారు. ఎంతో కాలం నుంచి వసుధ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ముమ్ముందు వసుధ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తామని టంగుటూరు శీనయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, యనకండ్ల ఖాదర్, కోడి నగేష్‌బాబు, ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవాధ్యక్షులు పి.ఎస్.నారాయణ, జోలాపురం హరి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులు.. పంట నమోదు చేయాలి

**కోవెలకుంట్ల, అగస్టు 6,ప్రభాతవార్త :** వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఉన్న కౌలు రైతులు ఖచ్చితంగా వారి పేరు మీదనే పంట నమోదు చేయించుకోవాలని ఎడిఎ సుదాకరు చెప్పారు. మంగలవారము స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సబ్ డివిజన్ స్థాయి సమావేషము ఎడిఎ అద్యక్షత నిర్వహించారు. ఈసందర్బముగా ఎడిఎ మాట్లాడుతూ వ్యవసాయ సబ్ డివిజన్‌లో6 ఈ పంట బుక్కింగ్ నందు తీసుకోవల్సిన జాగ్రత్తలు మరియు వివిద సూచనలు ఇవ్వడము జరిగింది.వారు వేసిన పంటనుఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు.

# కౌలు రైతులకు పంట రుణాలు విరివిరగా ఇవ్వండి

**కోవెలకుంట్ల, అగస్టు 6,ప్రభాతవార్త**

సబ్ డివిజన్ పరిదిలో ఉన్న కౌలు రౌతులకు విరి విరిగా పంటరుణాలు ఇవ్వాలని లీడ బ్యాంకు మేనేజరు రవీంద్ర కుమారు చెప్పారు. మంగలవారము స్థానిక వెలుగు ఎపియం అద్యక్షత బ్యాంకర్ల సమీవేషము నిర్వహించారు. ఇందులో దొర్నిపాడు, ఉయ్యాలవాడ, సంజామయల కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల మండలాలకు చెందిన బ్యాంకుల మేనేజర్లు. వెలుగు ఎపియంలు పాల్గొన్నారు. ఈ సందర్బముగా లీడ బా ్యంకు మేనేజరు మాట్లాడుతూ ఈ ఏడది మీకు కేటాయించి టార్గెట పూర్తి చేయాలని బ్యాంకు మేనేజర్లను కోరారు.ఈ కార్యక్రమంలో ఎపిలో గురుస్వామి బాబు, దాసన్న, శేఖరు, తిరుపాలు, సిసిలు గోపాలకృష్ణ, నరసయ్య, బాగ్యలక్ష్మి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పురపాలక సంఘాన్ని విద్యుత్ దీపాలతో ప్రజలకు వెలుగు

**- మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీదు**

**: ప్రజలకు ఇబ్బందులు లేకుండా మౌళిక సదుపాయాలు కల్పించడమే ఆశయం**



**ఆత్మకూరు,ఆగష్టు06,ప్రభాతవార్త:** పురపాలక సంఘంలో విద్యుత్ దీపాలను వెలగించి పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా మున్సిపల్ అధికారులు కౌన్సిల్ బృందం ప్రజా సమస్యలపై ముందుకు వెళ్తాందని మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీదు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బటర్‌ప్లై విద్యుత్ దీపాలు వెలగించేందుకు మైనర్ రిపేరులు స్థంబాలు లేని చోట కొత్త స్థంబాలను ఏర్పాటు చేసి విద్యుత్ కాంతులతో వెలుగును అందించే విదంగా మైనర్ రిపేరు పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నామన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పట్టణ ప్రజలకు ఎన్నో రోజుల నుంచి చీకటిలోనే ఇబ్బందులు పడుతున్న విషయాని దృష్టిలో ఉంచుకోని కౌన్సిల్ తీర్మాణంలో అమోదించిన 12 కొత్త బటర్‌ప్లై స్తంబాలను ఏర్పాటు చేసిఎల్ఈడి విద్యుత్ దీపాలతో పట్టణంను వెలిగించేందుకు ఈ పనులు చపట్టడం జరిగిందని వివించారు. 24వార్డుల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకోని వర్షాకాలంలో వివిద వార్డులలో పాగింగ్ మిషన్‌తో పొగను వదులుతు దోమలను నివారించే విదంగా దృష్టి సారిస్తున్నామన్నారు. ప్రజా ఆరోగ ్య జాగ్రత్తలను కాపాడే విదంగా మున్సిపల అధికారులు, కౌన్సిల్ బృందం ముందుకు వెళ్లడమే ఆశయమని కొనియడారు. వీరి వెంటా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ బాష, ఎల్ఐసి కరీం, ఆసిస్టేంట్ ఇంజనీరింగ్ రాజేష్, మున్సిపల్‌శాఖ అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

# కేరళ ప్రజలను ఆదుకుందాం

**బనగానపల్లె, ఆగస్టు6, ప్రభాతవార్త:** బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల కొరకు మంగళవారం విరాళాల సేకరణ చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆర్.బాబునాథ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ఆర్.బాబునాథ్ మాట్లాడుతూ కేరళలో ఆగస్టు 2వ తేదిన వచ్చిన వరదల వల్ల వాయునాడ్ జిల్లాలో మూడు గ్రామాలు తుడిచిపెట్టుకుని పోయాయన్నారు. ఈ ఘోరవిపత్తులో వందలాది మంది తమ సర్వస్వాన్ని కోల్పోయారని బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. అలాగే రెడ్‌రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ బడే సాహెబ్ మాట్లాడుతూ కేరళల వచ్చిన వరదలు దేశంలోని ప్రజలను కలిచివేసిందని కుటుంబాలు ప్రాణాలు కోల్పోయారని పత్రికల్లో, టీవీలో కేరళ వరద దృశ్యాలు భయానకంగా ఉన్నాయన్నారు. ఈ సమయంలో ప్రతి భారతీయుడు మన సోదరులను ఆదుకోవాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. కళాశాల విద్యార్థులు బనగానపల్లె ప్రజల నుండి రూ.12వేలు విరాళం సేకరించార న్నారు. వాటిని కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు పంపుతామన్నారు. విరాళాలు సేకరణలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణుగోపాల్ అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందిస్తాయని, దేశం పట్ల ప్రేమను, బాధ్యతను తెలుపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, నీతమ్మ, సి.వరలక్ష్మి, రవికుమార్, రామన్న మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలి..

**కోసిగి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** గ్రామాలల్లో రెవిన్యూ విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవిన్యూ సేవకులకు రాత్రి డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలని మండలగ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం డిమాండ్ చేసింది.. ఈ మేరకు మంగళవారం వారు తహశీల్దార్ నిత్యానందరాజకు వినతి పత్రం అందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్దంగా జారీ చేసిన జీవోను రద్దు చేయాలని, గ్రామ రెవెన్యూ సహాయకులకు రాత్రి వేళల్లో వాచ్‌మెన్ డ్యూటీలను వేయరాదన్నారు..ముఖ్యంగా నైట్ డ్యూటీలు చేయడానికి గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారి, కొన్ని మండల కేంద్రాలో్ల వాచ్‌మెన్‌లు ఉన్నా కూడా వీఆర్ఏలతో నైట్ డ్యూటీలు చేయిస్తున్నారని, దీంతో తాము ఆరోగ్య పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందనన్నారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఎలకు రాత్రి డ్యూటీలను రద్దు చేసి ఖాళీలుగా ఉన్న వాచ్‌మెన్, అటెండర్ పోస్టులను భర్తి చేయాలని డిమాండ్ చేసారు..ముఖ్యంగా అటెండర్, రికార్డు రూమ్ అసిస్టెంట్ పోస్టులకు, సీనియార్టిఇ పద్దతిలో అర్హులైన విఆర్ఎలకు పదోన్నతులు ఇచ్చి వాటినిభర్తి చేయాలని, అలాగే విఆర్ఎలకు విఆర్‌వోలుగా ప్రమోషన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేసారు..

# పేదరికం విద్యకు అడ్డుకాకూడదు

**- జిల్లా పరిషత్ సిఈఓ నారసరెడ్డి**

**వెలుగోడు, ఆగష్టు 6, ప్రభాతవార్తః**



పేదరికం విద్యకు అడ్డుకాకూడదని కర్నూలు జిల్లా పరిషత్ సిఈఓ నారసరెడ్డి అన్నారు. మంగళవారం వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాల పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వ ర్యంలో పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ అధ్యక్షతన విద్యార్థులకు ప్రొత్సాహక అభినం దన సభ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరయిన ముఖ్యఅతిథులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. అనంతరం జడ్పీ సిఈఓ నారసరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతిఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. బిఎస్ఎన్ఎల్ డిజిఎం రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. రిటైర్డు సిఈఓ జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలు కలిగి విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు. అదేస మయంలో విద్యార్థులు క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని తెలిపారు. తహశీల్దార్ శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ వెలుగోడు పూర్వవిద్యార్థుల సంఘం సేవలు అభినందనీయం అన్నారు. పేద విద్యార్థులకు ప్రతిసంవత్సరం ఉపకార వేతనాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ఆర్థికసాయం అందించడం విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేయడమేనని స్పష్టం చేశారు. భవానీ శంకర్ విద్యార్థికి రూ.5 వేలు, సానియాకు రూ.5వేలు, మరికొందరు విద్యార్థులకు నగదును అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ నళిని, దాతలు రవిశంకర్, అహమ్మద్ వుశేన్, రంగనాథ్‌లను పూర్వవిద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. ఎంఈఓ బ్రహ్మయ్య ఆచారి లిటిల్ ఎంజెల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియేల్, సర్పంచ్ జయపాల్, పూర్వవిద్యార్థుల సంఘం నాయకులు సుల్తాన్, మోహినుద్దిన్, నసరుల్లా ఖాన్, పుల్లయ్య, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, శ్రీనివాసులు, శ్రీకాంత్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నందవరంలో చౌడేశ్వరిదేవి హుండీ లెక్కింపు

**- రూ.31,93,938ల ఆదాయం**

**బనగానపల్లె, ఆగస్టు6, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపు మంగళవారం నిర్వహించారు. ఆలయ ఈవో కామేశ్వరి, ఆలయ అధికారులు, నంద్యాల జిల్లా ఏసీవో హరిచంద్రారెడ్డి, ఆలయ పర్యవేక్షణాధికారి ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు చేపట్టారు. మూడు నెలల పది రోజుల హుండీ లెక్కింపుకు గాను రూ.31,93,938ల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కామేశ్వరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందివర్గం పోలీసులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులు పాటిస్తే...అధిక దిగుబడులు

**కొత్తపల్లి, ఆగష్టు 6, ప్రభాతవార్తః**

వరిపంటలో సరైన యాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఆంజనేయ, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి హేమలత రైతులకు సూచించారు. వారు మంగళవారం మండలంలోని పాలెం చెరువు గ్రామంలో వరిపంట పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరిపంటలో నారుదశలో నారు నాటేటప్పుడు కొనలు తుంచి నాటడం వలన కాండం తొలిచేపురుగు యొక్క గుడ్లు నాశనం అవుతాయని దీని ద్వారా పంటలో వచ్చే కాండం తొలిచే పురుగు ఉధృతిని తగ్గించవచ్చన్నారు. అనంతరం నందికుంట గ్రామంలో మొక్కజొన్న పంటను పరిశీలించారు. మొక్కజొన్న పంటలో కత్తెరపురుగును గుర్తించి దాని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే ఖరీఫ్ సీజన్‌లో వేసిన పంటలకు రైతులు సమీప రైతు సేవా కేంద్రం నందు ఖచ్చితంగా పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె మహేష్, రైతు సేవా సిబ్బంది జాహిద్, శివకృష్ణ నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను అరికట్టాలి

**పాములపాడు, ఆగష్టు 6, ప్రభాతవార్తః**

రాష్ట్రంలో దళితులపై దాడులను అరికట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు లాజరత్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు చోరిబిలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి స్తూపం వద్ద సీనియర్ నాయకులు ఆనందరావు అధ్యక్షతన చుండూరు, కారంచేడు, వేంపెంట గ్రామాల్లో మృతిచెందిన వారికి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రాచరిక పాలన నుండి దళితులు, వెనకబడిన కులాలు ఆర్థిక అసమానతతో, అంటరానితనంతో మగ్గుతున్నారని పేర్కొన్నారు. దళితులకు ఎర్రజెండా అండగా ఉంటూ జనచైతన్యమార్గంలో దళితులు ఆత్మగౌరవం, సమానత్వం కోసం ప్రశ్నిస్తున్న తరుణంలో మారణహోమాలు సృష్టించిన భూస్వామ్య పెత్తందారుల ఆగడాలు అప్పట్లో అధికమయ్యాయని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాబాసాహేబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని వ్యతిరేకించి నల్లచట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, ఆ పార్టీ నాయకులు రామకృష్ణ, విశ్వనాథం, జనసేన నాయకులు మొలక శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌క్యాప్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 6, ప్రభాతవార్తః**

నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌క్యాప్) పథకానికి సంబంధించిన ప్రతిపాదనలను త్వరగా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు నగర పాలక కమిషనరు పివి రామలింగేశ్వర్ అదేశించారు. మంగళవారం నగర పాలక నూతన కౌన్సిల్ హాల్‌లో ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, ఆరోగ్య, హార్టికల్చర్ విభాగాల అధికారులతో ఎన్‌క్యాప్ కార్యక్రమంపై సమీక్షించారు. నగరానికి ఎన్‌క్యాప్ ప్రోగ్రాం కింద రూ.7.50 కోట్లు మంజూరు అయ్యాయని వాటికి సంబంధించి ప్రధాన రహదారులకు మురికికాల్వలకు మధ్యన మట్టిలేకుండా రహదారులు, డివైడర్ల మధ్యన పచ్చదనం, పార్కుల నిర్మాణం, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు, జంక్షన్‌లలో వాటర్ ఫౌంటెన్లు, డస్ట్ అదుపుచేయు వ్యవస్థ నిర్వహణకు సంబందించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనరు అధికారులను అదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఎంఈ షాకీర్, డిసిపి సంధ్య, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మీ, శానిటేషన్ సూపర్‌వైజర్, సెక్రటరీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారం

**- పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు**

**వెల్దుర్తి, ఆగస్టు6, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోఇ 4,5,6 వార్డులలో గత కొన్ని రోజులుగా త్రాగునటి సమస్య తలెత్తింది.మంగళవారం ఆయా వార్డుల మహిళలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఖాళీబిందెలతో నిరసన తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు జిల్లాతెదేపా నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్‌తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలన్నారు.దీంతో ఇఒఆర్డీ నరసింహులు,గ్రామపంచాయతీ ఇఒ నాగేశ్వరరావుతో వారు మాట్లాడి విషయం తెలుపగా అధికారులు స్పందించారు. తెదేపా నాయకులు శివశంకర్‌రెడ్డి, బలరాంగౌడ్‌లు ఇఒఆర్డీ,ఇఒలతో కలిసి 4వ వార్డులో పైపులైన్ పగలిపోవడాన్ని ఆ వార్డుకు చేరుకొని పరిశీలించారు.పైపులైన్‌కు వారు దగ్గరుండి మరమ్మత్తులు చేయించి ఆయా కాలనీల కొళాయిలకు త్రాగునీరు వదిలి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు.దీంతో ఆయా కాలనీల ప్రజలు,మహిళలు ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మానసికంగా ప్రశాంతత లేకపోతే.. జీవన గమనం లయతప్పుతుంది




**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 6, ప్రభాతవార్తః** మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా మానసికంగా ప్రశాతంత లేకపోతే జీవన గమనం లయతప్పుతుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. భాస్కర్ అన్నారు. ఆగష్టు 6న జాతీయ మానసిక ఆరోగ్య అవగాహన దినం పురష్కరించుకొని జెండా ఊపి ర్యాలీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డిపిఎంయు ఉమా, డిపిఓ విజయరాజు, ఎస్ఓ హేమ సుందరం, డెమో శ్రీనివాసులు శెట్టి, ఆశా కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గార్గేయపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహిస్తున్న ఆశాడే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.భాస్కర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గమనం లయ తప్పుతుంది. పొరపాట్లకు అవకాశం ఇస్తుంది. ధీర్ఘకాలిక రుగ్మతలకు దారితీస్తుంది. విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మానసిక జబ్బులకు ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో ఈప్రభావం సమాజంపై పడుతుందని తెలిపారు. నిద్రలేమి, అతినిద్ర, ఒంటరితనం, పరిస్థితులకు తగ్గట్టు సర్దుబాటు లేకపోవడం, అతికోపం, అనుమానాలు, వ్యసనాలకు బానిస కావడం, మతిమరుపురావడం, ఆందోళనలకు గురికావడం, వారిలో వారు నవ్వుకోవడం వంటి లక్షణాలు గల వారిని క్షేత్రస్థాయిలో వారిని గుర్తించి వైద్యాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అలాంటి వారిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు.

# ఎంపీడిఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ సిఈఓ

**వెలుగోడు, ఆగష్టు 6, ప్రభాతవార్తః**

వెలుగోడు మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని జడ్పీ సిఈఓ నారసరెడ్డి మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంకితభావంతో ప్రజాసేవే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి పలు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది జడ్పీ సిఈఓను సత్కరించారు. ఈకార్యక్రమంలో జడ్పీ ఏఓ మురళీకృష్ణారెడ్డి, కార్యాలయ ఏఓ ఉమర్, సీనియర్ అసిస్టెంట్ రామసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

# కొత్తపలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**కొత్తపల్లి, ఆగష్టు 6, ప్రభాతవార్తః**

కొత్తపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఐ మండల కార్యదర్శి కేతం వెంకటశివుడు యాదవ్ అన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఉమా రాణికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గత నెలలో కురిసిన వర్షాలకు మొక్కజొన్న, పత్తి, సోయా చిక్కుడు, వరిపంట ఇతర పంటలు భారీగా దెబ్బతిన్నా యన్నారు. రెవిన్యూ సిబ్బంది పంట పొలాలను పరిశీలించి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇప్పించాలని తహశీల్దార్‌ను కోరారు. అదేవిధంగా కొత్తపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు. భీముడు, ఓబులేసు, బాలకృష్ణ ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సారా విక్రేత అరెస్ట్.. కేసు నమోదు

**బేతంచెర్ల, ఆగస్టు6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గూటుపల్లెకు చెందిన శీలం శ్రీరాములు అనే నాటుసారా విక్రేతను మంగళవారం అరెస్ట్ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ మాసుంబాషా తెలిపారు. వివరాల మేరకు గ్రామంలో నాటుసారా విక్రయిస్తున్నారన్న సమాచారంతో దాడిచేసి అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

## తహశీల్దార్‌ను కలిసిన తెదేపా రాష్ట్ర బిసి నాయకులు మల్లికార్జునరెడ్డి



**ఆదోని రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తహశీల్దార్ కార్యాలయం నందు నూతన తహశీల్దార్‌గా భాద్యతలు స్వీకరించిన ఆర్ శివరాముడును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి కురువ సాధికారిక కమిటీ డైరెక్టర్, కర్నూలు పార్లమెంట్ వాల్మీకి సాధికారిక కమిటీ డైరెక్టర్ రామయ్య, రాఘవేంద్రలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూల మాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శివరాముడు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు.

## అధ్యాపకురాలు డా.తలత్ పర్వీన్ కు ఘన సన్మానం



**నందికొట్కూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ శాఖ అధ్యాపకురాలు డాక్టర్. తలత్ పర్వీన్ కు మౌలానా అజాద్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్. సునీత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతు ప్రతి ఒక్కరు తమ అధ్యాపక వృత్తిలో డాక్టరేట్ డిగ్రీలు సాధించి తమ విజ్ఞానంతో విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. తనకు డాక్టరేట్ రావడానికి సహకరించిన వారందరికి తెలుపుతూ తన పరిశోధన విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఫిజిక్స్ విభాగంలో పరిశోధనలు చేసే పరిశోధకులకు ఉపయుక్త గ్రంధంగా మారుతుందని సన్మాన గ్రహిత డాక్టర్ తలత్ పర్వీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఎసి కో-ఆర్డినేటర్ డా.బి.పరిమళాదేవి, అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**తుగ్గలి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపల్లి క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్న షేక్ షేక్షావలి అనే వ్యక్తిని రాబడిన సమాచారం మేరకు తుగ్గలి ఎస్ఐ సయ్యద్ జమీర్ తన సిబ్బందితో కలిసి మంగళవారం ఉదయం దాడులు నిర్వహించి పట్టుకున్నారు. పట్టుబడిన నిందితుని వద్ద నుంచి 4బాక్సులలో 384టెట్రా 90ఎంఎల్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన నింధితునిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఏమాత్రం ఉపేక్షించబోమని చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ వెంకటేష్, రామాంజనేయులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దళితులపై దాడులను అరికట్టండి

:- సిపిఐ జిల్లా కార్యదర్శి మల్లికార్జున



**హొళగుంద, ఆగస్టు 6, ప్రభాతవార్త :** దేశం, రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మల్లికార్జున పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రమైన హొళగుందలో కారంచేడు, చుండూరు మారణ కాండలలో అమరులైన మృతవీరుల స్మారక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారంచేడు, చుండూరు ఘటనల్లో అగ్రవర్ణాల పాశవిక దాడుల్లో దళితులు అసువులు బాసారన్నారు. కారంచేడు, చుండూరు నరమేధాల అనంతరం దళిత చైతన్యం పెరిగిందన్నారు. అస్థిత్వ ఉద్యమాలు ముందుకొచ్చాయన్నారు. సామాజిక న్యాయ పోరాటాల నుండి ఆవిర్భవించిన చట్టాలు, సంక్షేమ పథకాలు కాపాడుకునేందుకు పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంకప్ప, శంకర్, సౌరప్ప, బసప్ప, దేవన్న, పిడిఎస్‌యు తాలుక కార్యదర్శి మునిస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ

## :- రాస్తారోకో..స్థంభించిన రాకపోకలు

**పత్తికొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త :** న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి, దాడి చేసిన పోలీసు అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి మహేష్, సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, మైరాముడులు అన్నారు. మంగళవారం పట్టణంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. స్థానిక ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. గంటకు పైగా ఆందోళన చేయడంతో వాహనాల రాకపోకలు స్థంభించిపోయాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ న్యాయవాది సుబ్బారెడ్డిపై నంద్యాల సిఐ రాజారెడ్డి అనుచితంగా ప్రవర్తించడంతో పాటు దాడికి పాల్పడ్డారని తెలిపారు. అలాగే నందికొట్కూరు న్యాయవాది గొల్ల శశిధర్‌పై అలంపూర్ పోలీసులు దాడి చేశారన్నారు. వివిధ ప్రజా సమస్యలు, కేసుల గురించి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే న్యాయవాదుల పట్ల పోలీస్ అధికారులు దాడికి పాల్పడటం దారుణమన్నారు. ఆ పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో చేస్తున్న సమయంలో ఆర్టీఓ రామలక్ష్మి వాహనం రాగా న్యాయవాదులు రోడ్డుపై బైఠాయించి అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి రాజశేఖర్ నాయుడు, సహాయ కార్యదర్శి వాసుదేవ నాయుడు, న్యాయవాదులు కారప్ప, గోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, ఈరన్న, సురేంద్ర, కృష్ణయ్య, దామోదరాచారిఇ, రమేష్‌బాబు, నాగేష్ , నరసింహయ్య, బాల భాష, రవిప్రకాష్, నాగలక్ష్మయ్య, ప్రసాద్‌బాబు, నారాయణస్వామి, పంపాపతి, మధు బాబు, శ్రీనివాసరెడ్డి, అరుణ్‌కుమార్, వీరేష్, నాగరాజు, హరి, నెట్టేకల్లు, ఇలియాజ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల హక్కుల కోసం పోరాడండి

:- మాలమహానాడు జిల్లా కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప



**ఆలూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త** మాలల హక్కుల కోసం పోరాడాలని మాలమహానాడు జిల్లా కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురుకుంద గోపాల్‌లు అన్నారు. మంగళవారం జిల్లాలో జరిగిన ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా సమావేశానికి ఆలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి మాలమహానాడు జిల్లా, డివిజన్, తాలుక, మండల స్థాయి నుండి నాయకులు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అన్ని మాలమహానాడు సంఘాలు జేఏసిగా ఏర్పడి ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టికల్ 341కి విరుద్దంగా సుప్రీం కోర్టు తీర్పు వచ్చిందని అలాగే గతంలో ఐదుగురు సభ్యులు సుప్రీం కోర్టు ధర్మాసనం వర్గీకరణ చేసుకోవడానికి వీల్లేదని చెప్పిందని వారు గుర్తు చేశారు. ఎస్‌సి వర్గీకరణను ఉత్తర భారతదేశం వ్యతిరేకిస్తుందని కేవలం దక్షిణ భారతదేశంలో కొంతమంది స్వార్థపూరిత రాజకీయ నాయకులు మాత్రమే వర్గీకరణ కోరుతున్నారన్నారు. అలాగే దళితుల మధ్య చిచ్చుపెట్టి రిజర్వేషన్ మరియు అట్రాసిటీ చట్టాలు ఎత్తివేయాలని మనువాద బిజెపి కోరుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది దళితులు భవిష్యత్తులో జరిగే నష్టాన్ని అంచనా వేయలేకపోతున్నారని అలాగే తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు తీర్పు వెలువడిన వెంటనే స్పందించడం ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు. గతంలో కారంచెడు, చుండూరు, లక్ష్మీపేట ఇలా రాష్ట్రంలో దళితులపై దాడులు జరిగితే నోరు మెదపని నాయకులు నేడు ఈ విధంగా మాట్లాడడం సబబు కాదని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు అత్తిబెళగల్ ఈరన్న, లింగంపల్లి మల్లికార్జున, హనుమంతు, శ్రీనివాసులు, కిరణ్, భీమా, పెద్దగోనేహాల్ వెంకటరాముడు, రంగస్వామి, వందవాగిలి యంకప్ప పాల్గొన్నారు.

## సిఐ మంజునాథ్‌ను కలిసిన మండల టిడిపి నేతలు



**పెద్దకడుబూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** నూతనంగా భాద్యతలు చేపట్టిన కోసిగి సిఐ మంజునాథ్‌ను మండల టిడిపి కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న ఆధ్వర్యంలో వివిధ గ్రామాల టిడిపి నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం సిఐ చాంబర్‌కు వెళ్లి శాలువా కప్పి పూలమాలతో సిఐ మంజునాథ్‌ను టిడిపి నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా బసలదొడ్డి ఈరన్న విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల విషయమై సిఐ మంజునాథ్ ఎస్ఐ మహేష్‌కుమార్‌తో చర్చించడం జరిగిందని శాంతిభద్రతలు కాపాడేందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్‌రెడ్డి, బాపులదొడ్డి నర్సిరెడ్డి, పులికనుమ సత్య, హనుమయ్య, తాత రాజు, బలరాం, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్‌లో అష్టావధానం



**దేవనకొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త** మండల కేంద్రమైన దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్ నందు అష్టావధానం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. అష్టావధాన కార్యక్రమంలో పాల్గొన్న ఆముదాల మురళీ విద్యార్థులను రంజింపచేశారు. ఈ అష్టావధాన కార్యక్రమంలో వృక్షకులుగా సవ్వప్ప గారి ఈరన్న, దత్తపతిగా నల్లారెడ్డి, వర్ణనగా రమణామూర్తి, సమస్యగా వెంకటేశ్వర యాదవ్, వ్యక్తాక్షరిగా ఎస్‌వి ప్రసాద్, ఆసుగా గోకినేని పరందామయ్య, పురాణ పట్టణముగా సుధాకర్, అప్రస్తుత ప్రసంగముగా భాస్కర్, అవధానములో పాల్గొన్నారు. ఈ అవధాన కార్యక్రమంలో కంద పద్యాలు, చంపకమాల పదాలతో ఇచ్చిన సమస్యలను అవధాని పూరించారు. అదేవిధంగా అప్రస్తుత ప్రసంగంలో చలోక్తులు వేసి అవధాని దృష్టి మళ్లించే ప్రయత్నం చేసినప్పటికీ అవధాని ఏకాగ్రతతో తన అష్టావధానాన్ని కొనసాగించారు. ఇప్పటి సమాజంలో మమ్మి, డాడీల స్కూళ్లు పెరిగిపోయి తెలుగు భాష అంతరించే ప్రమాదం ఏర్పడిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఇలాంటి పండితులు, కవులు, కవి సమ్మేళనాలు అష్టావధానాలు గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ విద్యార్థులకు ఏకాగ్రతతో కూడిన చదువులను కొనసాగిస్తారని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు భాషా వికాసానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని చెప్పారు. అష్టావధానంలో పాల్గొన్న ప్రిన్సిపల్ వేణుగోపాల్, అష్టావధాని ఆముదాల మురళీ, కవుల వర్గానికి, పాఠశాల కరస్పాండెంట్ పి రఘునాథ్, బి ఉచ్చీరప్ప, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, కవులకు దుశ్శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## అర్బన్ సిఐను కలిసిన బిజెపి నాయకులు



**పత్తికొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త** నూతనంగా పత్తికొండ అర్బన్ సిఐగా భాద్యతలు చేపట్టిన ఏ జయన్నను బిజెపి కిసాన్ మోర్చ అసెంబ్లీ ఇంచార్జ సిసి రంగన్న, కోకన్వీనర్ గోవర్ధన్ నాయుడు, బిజెపి మండల అధ్యక్షులు కొత్తపల్లి శంకరయ్యాచారి, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి గోరంట్లలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు సిఐ జయన్నను శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జిల్లా కన్వీనర్ రామ్మోహన్ ఆచారి, ఓబిసి మండల అధ్యక్షులు కర్ణం చంద్రయ్య, బిజెవైఎం మాజీ నాయకులు వీరేష్, ఏబివిపి మాజీ నాయకులు సోమన్న తదితరులున్నారు.

## వీధి స్థంబాలు, వీధిదీపాలు ఏర్పాటు చేయాలి



**దేవనకొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండ నందు వీధి స్థంబాలతో పాటు వీధిదీపాలు ఏర్పాటు చేయాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసరావు కోరారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ఎంపిడిఓకు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన దేవనకొండ నందు వివిధ కాలనీల నందు వీధి లైట్లు లేక రాత్రిసమయంలో వీధికుక్కల బెడదతో, విష సర్పాలు సంచరించడం వలన వృద్దులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గతంలో అనేకమార్లు పంచాయతీ కార్యదర్శిని కోరినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సిఫారసు చేయకుండ చేతులు దులుపుకోవడం తప్ప పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ స్థంబాలు, వీధిలైట్లు ఏర్పాటు చేసే విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శిని కోరగా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడని పంచాయతీ కార్యదర్శిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బజారి, ప్రజాసంఘాల నాయకులు రాఘవేంద్ర, సుల్తాన్, భాష, భీమేష్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రణమండల ఆంజనేయస్వామికి వెళ్లేదారిలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలి



**ఆదోని, ఆగస్టు 6, ప్రభాతవార్త :** శ్రీ రణమండల ఆంజనేయస్వామి కొండకు వెళ్లే దారిలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ రమేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్‌దోకలు అన్నారు. మంగళవారం యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది పవిత్రమైన శ్రావణమాసంలో శ్రీ రణమండల ఆంజనేయస్వామి దర్శనం కోసం ఆదోని చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులకు మరియు ప్రతి దినం ఉదయాన్నే 4గంటల సమయంలో ఎక్కువగా దైవదర్శనం కోసం వచ్చే పట్టణ వాసులకు కోటవీరభద్ర స్వామి దేవాలయం నుండి శ్రీ రణమండల ఆంజనేయస్వామి ముఖద్వారం వరకు వీధిలైట్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దేవస్థానంకు వెళ్లే నడకదారి కొన్ని వందల సంవత్సరాల నాటి నుంచి కోటవీరభద్ర స్వామి దేవాలయం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. అయిత ఈదారి నుంచి చీకటిలో వెళ్లాలంటే భక్తులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. కావున భక్తుల అవసరం నిమిత్తం వీధిలైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పట్టణ అధ్యక్షులు సాయినాథ్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దేవిశెట్టి వీరేష్, రామకృష్ణారెడ్డి, హుసేనప్ప యాదవ్, విద్యార్థి నాయకులు శ్రీనిత్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు మాణిక్యరాజు, హనుమంతు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట రైతులను ఆదుకోవాలి



**కొత్తపల్లి, ఆగష్టు 6, ప్రభాతవార్త:** జూలై నెలలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలో వేలాధి ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతినడంతో వేలాధి రూపాయల పెట్టుబడి పెట్టి రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారని వారిని వెంటనే ఆదుకోవాలని ఏ.పి.రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజశేఖర్, సహాయ కార్యదర్శి ఎన్.స్వాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అతివృష్టి అనావృష్టి కారణంగా గత మూడు సంవత్సరాలుగా జిల్లాలోని కొత్తపల్లి, జూపాడుబంగ్లా, ఆత్మకూరు తదితర మండలాలలో రైతు నష్టపోయారని అప్పులు చేసి కొత్తపల్లి మండలంలో 3729 హెక్టార్లలో మొక్కజొన్న పంటను సాగుచేసి నష్టపోయారని ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, గోపాల్, రైతులు పాల్గొన్నారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు06, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## పంటనమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన వ్యవసాయాధికారి



**ఆదోని రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నారాయణపురం, చాగి, బసాపురం గ్రామాలలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి అశోక్‌కుమార్‌రెడ్డి మంగళవారం రైతుల సమక్షంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలకు పంట నమోదు తప్పక చేయించుకోవాలన్నారు. పంట నమోదు అన్ని రకాలైన ప్రభుత్వ రాయితీలకు మరియు ఇన్సూరెన్స్, మద్దతు ధరకు, ఉత్పత్తి, అమ్మకం కొరకు ఉపయోగపడుతుందన్నారు. కావున ప్రతిరైతు వారి వారి గ్రామాల్లో ఉండే రైతు సేవ కేంద్రాల్లో వ్యవసాయ సహాయకులను సంప్రదించి పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. పంట నమోదుకు పట్టా పాస్‌పుస్తకం, ఆధార్, బ్యాంక్ బుక్ జిరాక్స్ ఇవ్వాలని కోరారు. అలాగే పత్తి పంట నందు యందు చీడపీడలను గమనించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా తెల్లదోమ, పచ్చదోమ, ఎర్రనల్లి ఆశించిందని బెట్ట పరిస్థితులు ఉండటం వల్ల ఉధృతి అధికంగా ఉంటుందన్నారు. వీటి నివారణకు పసుపు, నీలిరంగు జిగురు అట్టలను ఒక ఎకరాకు పది చొప్పన ఉంచడం వలన వాటి యొక్క ఉధృతిని తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయతీలకు శ్రీశైలం దేవస్థాన చైర్మన్ పదవి ఇవ్వాలి

:- వీరశైవ లింగాయతీ తాలుక అధ్యక్షులు రామదుర్గం కుమారగౌడ్

**ఆలూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** వీరశైవ లింగాయతీలకు శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పదవిని ఇవ్వాలని వీరశైవ లింగాయతీ తాలుక అధ్యక్షులు రామదుర్గం కుమారగౌడ్, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ భీమన్నగౌడ్, హొళగుంద మాజీ వైస్ ఎంపిపి నెరణికి మల్లిగౌడ్‌లు అన్నారు. మంగళవారం వారు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం వీరశైవ లింగాయతీలు రాష్ట్రవ్యాప్తంగా కృషి చేశారన్నారు. ఏపిలో వీరశైవ లింగాయతీలకు ఇప్పటివరకు ఎలాంటి నామినేటెడ్ పదవులు కట్టలేదన్నారు. కర్నూలు జిల్లా కేంద్రంలో బసవ భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వీరశైవ లింగాయతీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సిఎం చంద్రబాబునాయుడు వీరశైవ లింగాయతీలకు శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పదవిని కేటాయించాలని కోరారు. వీరశైవ లింగాయతీలు విద్య, ఆర్థికంగా అభివృద్ది చెందాల్సిన అవసరం ఉందని వీరశైవ లింగాయతీ హక్కుల సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగన్నగౌడ్, మల్లికార్జునగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యంపై విస్తృత దాడులు..!

:- అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వినోద్‌కుమార్



**ఆలూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** కర్ణాటక అక్రమ మద్యంపై విస్తృతంగా దాడులు నిర్వహించినట్లు అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్‌పి బిందు మాధవ్ ఐపిఎస్, ఎన్ ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కురుకుంద, కమ్మరచేడు రస్తాలో కురుకుందకు అరకిలోమీటర్ దూరంలో నాకబంది నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం రిజిస్ట్రేషన్ కలిగిన ఒక బొలేరో వాహనం కర్ణాటక రాష్ట్రానికి చెందిన 52మద్యం బాక్సులు రవాణా చేస్తుండగా పట్టుకోవడం జరిగింది. 52మద్యం బాక్సులలో 5184టెట్రాప్యాకెట్లు కర్ణాటక రాష్ట్రానికి చెందినవిగా ఉన్నాయన్నారు. ఇందులో ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద గ్రామానికి చెందిన సలీంభాష, హొళగుంద మండలం ముద్దటమాగి గ్రామానికి చెందిన కురువ దుర్గన్న, ఆలూరు మండలంలోని మూసానపల్లె గ్రామానికి చెందిన బోయ శేఖర్, బోయ హరిప్రసాద్, మణేకుర్తి గ్రామానికి చెందిన ఎర్రగుడి మురళీ అనే వ్యక్తులు బొలేరో వాహనంలో అక్రమ మద్యం రవాణ చేస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. అలాగే వాహన యజమాని బళ్లారి జిల్లా ఇబ్రహీంపురం గ్రామ నివాసి భీమప్ప మీద కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం ఐదుమందిని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఆలూరు సెబ్ సిఐ మల్లిక, ఎస్ఐ వీరస్వామి, సిబ్బంది బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన గ్రంథాలయ అధికారిణి



**ఆదోనిలీగల్, ఆగస్టు06, ప్రభాతవార్త;** ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిని మంగళవారం ఆదోని గ్రంథాలయ అధికారిణి సుజాత మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రంథాలయ సంస్థ నుంచి వచ్చిన ఉత్తర్వులను ఎమ్మెల్యేకు అందించారు. నూతన గ్రంథాలయ బిల్డింగ్ విషయంలో ఎమ్మెల్యేతో చర్చించినట్లు చెప్పారు. త్వరలోనే నిర్మాణం పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.

## కుమార స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు06, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా)నిర్వహించబడింది. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరి త్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, జనులకు ఆయారారోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం, సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు. అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ, వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సచివాలయ సిబ్బంది

**హొళగుంద, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోగిలతోట గ్రామ సచివాలయ అధికారులు ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వీరేష్ మండిపడ్డారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు సచివాలయానికి అడంగల్, 1బి పత్రాల కొరకు వెళితే సచివాలయ సిబ్బందిలో ఉన్న అధికారులు ప్రింటింగ్ మిషన్ పనిచేయడం లేదని, సదరు ఆఫీసర్ రాలేదని సాకులు చెబుతున్నారన్నారు. గత కొన్ని నెలలుగా సచివాలయంలో ఒకరిద్దరు తప్ప సచివాలయ సిబ్బంది కనిపించడం లేదన్నారు. క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికేట్ల ఫారాలు అడిగినా లేవని చెప్పడం సర్వసాధారణమైందన్నారు. సచివాలయానికి వస్తున్న ఒకరిద్దరు అధికారులు కూడా సమయానికి సరిగా రావడం లేదని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయంపై ఎంపిడిఓ గ్రామాన్ని తక్షణమే స్పందించి సచివాలయ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుని గ్రామప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు తాళ్లూరు తిమ్మప్ప, ఇటీగాల బసవరాజు, సెకన్న, పరశురాం, వీరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతాం ; సెబ్ ఏఈఎస్ వినోద్‌కుమార్



**ఆదోనిటౌన్, ఆగస్టు06, ప్రభాతవార్త;** వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని మంగళవారం ట్రాక్టర్‌తో ధ్వంసం చేయించినట్లు సెబ్ ఏఈఎస్ వినోద్‌కుమార్, సీఐ విన్నీలత తెలిపారు. స్థానిక ఇస్వీ రోడ్డులోని రైల్వే బ్రిడ్జి వద్ద వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేసి నాశనం చేసినట్లు చెప్పారు. ఇందులో మొత్తం 37 కేసుల్లో సుమారు రూ.3.5 లక్షలు విలువ చేసే 476 లీటర్ల కర్ణాటక మద్యం, 108 లీటర్ల నాటుసారాయిని నశింపజేసినట్లు చెప్పారు. అక్రమంగా కర్ణాటక మద్యం, నాటుసారా తయారీపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి దాడులు చేసి కట్టడి చేస్తామన్నారు. అక్రమ మద్యం, నాటుసారా తయారీదారులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## రైతులకు నీరు అందించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యం - ఎమ్మెల్యే బివి



**నందవరం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** నిరుపేద రైతులను దృష్టిలో వుంచుకొని గతంలో టిడిపి హయాంలో అనేక గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకాలను ప్రవేశపెట్టి రైతు పంట పొలాలకు వేల ఎకరాలకు సాగునీరు అందించారని ఎమ్మి గనూరు ఎమ్మెల్యే బివి జయనా గేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నటేకూరు, కొత్తిలి గ్రామ సమీపాన ఏర్పాటు చేసిన సాగునీరు ఎత్తిపోతల స్టేజివన్ పంప్‌హౌస్ ద్వారా సుమారు 4200 ఎకరాలకు నీరు పంపిణిచేస్తున్న విద్యుత్ మోటర్లను బటన్ నొక్కి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం అనేక ఎత్తిపోతల పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమన్నారు. రైతులు క్షేమంగా ఉండాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. ఇదే కాకుండా త్వరలో కైరవాడి దగ్గర ఏర్పాటుచేసిన చిలకలదోనా పంప్‌హౌస్, గంగవరం దగ్గర నిర్మించిన పూలచింత పంప్‌హౌస్‌ను త్వరలో విద్యుత్ మోటర్లను రిపేరు చేయించి అయా రిజర్వాయర్లకు నీరు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా బిసిసెల్ ఉపాధ్యక్షుడు ఈరన్న గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ కాసిం వలి , మండల కన్వీనర్ చిన్నరాముడు, జడ్పీటిసి వైస్ చైర్మన్ పుష్పా వతి, పూలచింత బండె గురుస్వామి, చిన్నకొత్తిలి బ్రహ్మానందరెడ్డి, సత్యంరెడ్డి, జోహరాపురం గజేందర్‌రెడ్డి, నాగలదిన్నె జబ్బర్, ఈడిగ రవిగౌడ్, గులిగిల ఈరన్న, శేషాద్రి తిమ్మప్ప, మంగలి ఉరుకుందు, సెద్దకొత్తిలి సోమన్న, ఆచారి, కననవీడు డబ్బా ఈరన్న, కనకవీడుపేట ఉదయ్ గౌడ్, ధర మ్మపురం గోపాల్, జగ్గాపురం నరసింహుడు, బాపురం నీలకంఠ, హాలహర్వి మీసేవా నాగరాజు, గోవిందు, దేవ సహాయం, మాచాపురం నడిపి పీర సాబ్, తేజేశ్వర్‌నాయుడు, శ్రీనివాసులు, నందవరం రైమాన్ బాష, బసప్ప గౌడ్, వడ్డె గోపాల్, చిదిగి నాగరాజు, ముగతి కొండారెడ్డి పాల్గొన్నారు.

## మీ ఇంట్లో ఇలా చేస్తారా....- ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**మిడుతూరు, ఆగస్టు06, ప్రభాతవార్త;** ఏందమ్మా ఇది అన్నమా.... మీ ఇంట్లో ఇలానే చేస్తారా.....? పిల్లలు ఇలాంటి అన్నం ఎలా తింటారంటూ మోడల్ స్కూల్ సిబ్బందిని, వంట చేసే నిర్వాహకులపై ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం వసతులను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖఖ చేశరు. ఎమ్మెల్యే స్వయంగా అన్నం చేతితో పట్టుకొని నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం వండిన చిత్రాన్నం బాగా చేయలేదన్నారు. పసుపు, నిమ్మరసం పిండితే సరిపోతుందా, చట్నీ ఎక్కడ అని ప్రశ్నించారు. ఇది ఉడికీ ఉడకని అన్నమని, కింద మెత్తగా, పైన పలుకు మీద ఉందన్నారు. మండలకేంద్రంలోని ఇలా ఉంటే గ్రామీణస్థాయిలో ఎలా ఉంటుందోనని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని, తరచుగా తనిఖీలు చేపడతామన్నారు. కొంతమంది లీడర్లు లేరులే నా వెంబడి ఎవరో ఒకరు తిరిగే తోడు కావాలని చెప్పేసి చేసుకోపోయే వాళ్ల ఇలాంటి వారికి మద్దతిస్తారు. పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల ప్రిన్సిపాల్‌సలీం, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలకు నీటి సమస్య పరిష్కారానికి వెంటనే బోరు వేస్తామని, పాఠశాల ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణణ చేపడతామని, అదేవిధంగా మోడల్ పాఠశాల హాస్టల్ విద్యార్థి నీలు, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు కాంపౌండ్ ఆవరణలో ఉండడం, ఆవరణలో ఎలాంటి విద్యుత్‌స్తంభాల లైట్లు లేకపోవడంతో విద్యార్థనీలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే పాఠశాల ఆవరణలో చీకటి లేకుండా విద్యుత్‌లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్తులకు భోజనం చేసే నిర్వాహకులపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపాలని ప్రిన్సిపాల్ సలీంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, మాండ్ర సురేంద్రనాథరెడ్డి, సర్వోత్తమరెడ్డి, ఇద్దరీస్, ఇంతియాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వరుణ దేవుడా..కరుణించవా..! :- వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు



**ఆదోని,ఆగస్టు 6,ప్రభాతవార్త :** ఇక 5నుండి 10వ తేదీలోపు వర్షం కురువకపోతే రైతన్నలు పూర్తిగా నష్టపోతారని అందుకోసం వరుణ దేవా..కరుణించమని.. వరుణుడి కోసం కుల,మతాలకు అతీతంగా ప్రత్యేక ప్రార్థనలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి అన్నారు. మంగళవారం ఆయన నివాసం నందు మతపెద్దల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిస్తే తప్ప రైతులు ఆర్థికంగా బాగుపడరని అందుకోసం వరుణుడు కరుణించాలంటే హిందూ,ముస్లిం,క్రైస్తవ సోదరులు వారి వారి దేవాలయాలు, మసీదులు,ప్రార్థన మందిరాలలో ప్రత్యేక పూజలు,ప్రార్థనలు చేయాలన్నారు. అలాగే వర్షం కోసం అన్ని మతాలకు చెందిన వారు ప్రార్థనలు చేయాలన్నారు. వర్షం కోసం నేను కూడా ఒంటిపూట ఉపవాస దీక్ష చేస్తానని అన్నారు. వరుణదేవుడు కరుణించి వర్షాలు సకాలంలో కురిస్తేనే రైతులు బాగుంటారన్నారు.

## శిల్పాసేవా సమితి కార్యక్రమాలను నిలిపేసేందుకు టిడిపి పన్నాగం



**నంద్యాల క్రైం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** శిల్పాసేవా సమితి కార్యక్రమాలు నిలిపివేసేందుకు తెలుగుదేశం పార్టీవారు పన్నాగాలు పన్నుతున్నారని గెలిచినా.. ఓడినా శిల్పా సేవా సమితి సేవలు నిరంతరం కొనసాగుతాయని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం శిల్పా మహిళా సహకార్ అధ్వర్యంలో రుణాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా నంద్యాల పట్టణంలో శిల్పాసేవా సమితి అధ్వర్యంలో పేద ప్రజలకు సేవలు అందిస్తునా న్నమన్నారు. ఇందులో భాగంగా 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా మహిళా అభివృద్ధిని కాంక్షిస్తు శిల్పా మహిళా సహకార్ బ్యాంకు నెలకొల్పి అతితక్కువ వడ్డీలకు రుణాలు అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా 130 మంది మహిళలకు రూ.21.18 లక్షల విలువల గల చెక్కులను మహిళలకు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే టైలరింగ్ శిక్షణ పొందిన 20 మందికి సర్టిఫికెట్లు ఈకార్యక్రమంలో అందజేశారు. శిల్పా మహిళా బ్యాంకు అభివృద్ధికి మహిళలు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఈకార్య క్రమంలో మహిళా సహకార్ బ్యాంకు డైరెక్టరు పూర్ణిమా, మేనేజరు హరిలీలా, శిల్పా సేవాసమితి సిబ్బంది లక్ష్మీనారాయణ, సహదేవుడు, మహిళలు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో చోరి

## - పలుచోట్ల చొరబడిన దొంగలు...

## - మొబైల్ దుకాణంలో ॥ మొబైల్‌లు ఎత్తుకెళ్లిన వైనం..




**వెల్దుర్తి,ఆగస్టు6,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని నారాయణరెడ్డి నగర్ ఎదుట ఎస్ఎల్ఎం మొబైల్ దుకాణం లో సోమవారం అర్ధరాత్రి చోరి జరిగింది. బాధితుని వివరాల మేరకు పట్టణానికి చెందిన ఈబూది బాలు మొబైల్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.రోజువారిలాగే మంగళవారం ఉదయం తన షాపుకు వచ్చి చూస్తే షెటర్ ఒకవైపు తెరవబడి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి స్థానిక పోలీసులను ఆశ్రయిం చాడు. దీంతో వెల్దుర్తి ఎస్సై సునీల్‌కు మార్ చోరి జరిగిన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ తన దుకాణంలో 11 సెల్‌ఫోన్లు చోరి కాబడ్డాయని గుర్తించామన్నారు. దాదాపు రూ.1లక్షకు పైగా నష్టం జరిగిందని ఆవేదన చెందాడు.అదేవిధంగా బిడిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలోని టిస్టాల్,చికెన్ దుకాణాల తలుపులు పగులగొట్టబడి ఉన్నాయి.అయితే తమ దుకాణాలలో ఏ వస్తువులు పోలేదని వాపోయారు.ఆ దుకాణాల ప్రక్కన ఉన్న రేడియం స్టిక్కర్స్ దుకాణం తలుపులు తెరవబడి ఉండగా కంప్యూటర్ రాక్‌లోని రూ.2వేల నగదు పోయినట్లు బాధితుడు తెలిపారు.

### ప్రజాప్రతినిధుల మాటకు విలువ లేనప్పుడు..

# సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..?




**హొళగుంద,ఆగస్టు 6,ప్రభాతవార్త :** ప్రజాప్రతినిధుల మాటకు విలువ లేనప్పుడు..సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని.. ఎమ్మెల్యే విరుపాక్షి అధికారులపై మండిపడ్డారు. మంగళవారం హొళగుందలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నూర్జహాన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజాసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఏ పార్టీకి చెందిన వారికైనా అధికారులు సమానంగా పనిచేస్తే మండలం,గ్రామాలు అభివృద్ధి జరుగుతుందన్నారు. సమస్యల కోసం వచ్చినప్పుడు కొందరు అధికారులు ఆ పార్టీ,ఈ పార్టీ అని ప్రజల పనులు చేయకుండ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా తహశీల్దార్ కార్యాలయంలో 1బి అడంగల్ లాక్‌లు తీయకుండ ప్రజలను కార్యాలయం చుట్టూ నెలలకొద్ది తిప్పుతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు మార్పులు,చేర్పులు చేస్తున్నారని అట్టివారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గ్రామాల్లో సర్వేయర్లు,విఆర్ఓలు కొన్ని తప్పుడు డాక్యుమెంట్లు చేస్తున్నారని అలాంటివి చేస్తే వేరేవారికి అన్యాయం జరుగుతుందని అలాచేయకుండ డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలో రోడ్లు అద్వాన్నంగా తయారయ్యాయని ప్రధానంగా ఆదోని-హొళగుంద రోడ్డు,హొళగుంద,ఎల్లార్తి రోడ్డు,వందవాగిలి, గజ్జహళ్లి గ్రామాల రోడ్డు దారుణంగా ఉన్నాయని రోడ్డు మరమత్తులు చేపట్టాలని ఆర్అండ్‌బి ఏఈ రవికాంత్‌ను నిలదీశారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఆదోని-హొళగుంద రోడ్డు కాంట్రాక్టర్‌ను తప్పించి టెండర్లు క్యాన్సిల్ చేసి నూతన టెండర్లు జారీ చేసి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆర్అండ్‌బి ఏఈ తెలిపారు. అలాగే మండలంలో పిహెచ్‌సి సెంటర్లు రెండు ఉండగా గజ్జహళ్లిలో మాత్రం వానపడితే డెంగ్యూ,మలేరియా వ్యాధులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని దానిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. పెద్దగోనెహాల్ గ్రామంలో ఎస్‌సి,బిసి కాలనీల్లో డ్రైనేజీ,తాగునీరు,సిసిరోడ్లు వేయిస్తే ప్రజలు ఇబ్బందులకు గురికాకుండ ఉంటారని సర్పంచ్ వెంకటరెడ్డి అధికారులకు విన్నవించారు. అలాగే ఇంగళదహాల్ గ్రామంలో 40సం॥ల క్రితం ఎస్ఎస్ ట్యాంకు ఉండేదని ప్రస్తుతం అది మూసివేశారని దానిని పున:నిర్మిస్తే ఇంగళదహాల్,ఎండి హళ్లి ,పెద్దగోనెహాల్ గ్రామాలకు తాగునీటి సమస్య ఉండదని ఎంపిడిసి మల్లికార్జున అన్నారు. అయితే దీనిపై ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ విచారణ చేపట్టి పనులు చేస్తామన్నారు. ప్రధానంగా సమ్మతగేరి,హెబ్బటం ఎస్ఎస్ ట్యాంకుల నుండి గ్రామాలకు ఐదురోజులకోసారి నీటిని విడుదల చేస్తున్నారని దీంతో గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడి ఉందన్నారు. కావున మూడురోజులకోసారి నీరు వదిలితే సమస్య పరిష్కారమవుతుందని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు అధికారులను కోరారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మాట్లాడుతూ మండలానికి రూ.11కోట్లు మంజూరయ్యాయని తాగునీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ నాగేశ్వరరావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ,వైస్ ఎంపిపిలు ,సర్పంచ్ చలవాది రంగమ్మ,డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్,ఎంపిడిఓ ఆజాద్,ఎంఈఓలు,ఈఓపిఆర్‌డి చంద్రమౌనేశ్వర్‌గౌడ్, ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు విరుపాక్షి ,హేసన్,మల్లయ్య,వెంకటరెడ్డి,వెంకటరామిరెడ్డి,సంధ్యాభాయ్,ఉరుకుందప్ప, ఆర్ఐ దినోజ్‌కుమార్,హొళగుంద పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,ఎంపిపి తనయుడు ఈసా,సర్పంచ్ తనయుడు పంపాపతి,వందవాగిలి శేషప్ప తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఇంటికి ఎమ్మెల్యే... గ్రామాభివృద్ధి కోసమే...

## - ఎమ్మెల్యే గిత్త జయసూర్య



మిడుతూరు, ఆగస్టు06, ప్రభాతవార్త; రాజకీయ కలయికలకు ఎవరు అతీతులు కారు. కొన్ని రాజకీయ కలయికలు కొందరికి నచ్చకపోవచ్చు. మరికొన్ని రాజకీయ కలయికలు గ్రామాభివృద్ధికి బంగారు బాట వేయవచ్చు. కానీ ఇప్పుడు జరిగిన కలయిక గ్రామాభివృద్ధికి అంటూ నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య కుండ బద్ధలు కొట్టినట్లు పగలగొట్టి మాటల్లో తన అభిప్రాయాన్ని తేల్చి చెప్పారు. మండలకేంద్రమైన మిడుతూరు గ్రామ సర్పంచ్ జయలక్ష్మమ్మ ఇంటికి ఎమ్మెల్యే గిత్త జయసూర్య వెళ్లారు. అయితే ఆమె వైకాపా సర్పంచ్ కావడంతో మండలమంతా ఈ విషయంపై తీవ్ర చర్చనీయాంశమయ్యింది. నియోజకవర్గ ఎమ్మెల్యే మంగళవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ జయలక్ష్మమ్మ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే సర్పంచ్‌ఇంకి చేరుకున్నారు. తర్వాత ఎమ్మెల్యేకు దుశ్శాలువా కప్పి పూలమాలలు వేసి ఆమ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్‌తో పాటు కుటుంబీకులు మాకు సన్నిహితులు, అంతా కలిసికట్టుగా గ్రామాభివృద్ధి కోసం పని చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి మంజూరయ్యే నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని, బవిష్యత్‌లో అన్ని మంచిరోజులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, రెడ్డివారి వెంకటేశ్వరరెడ్డి, వంగాల శివరామిరెడ్డి, గుండం శివరామిరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త జయరాముడు, మనోహర్‌రెడ్డి, సర్వోత్తమరెడ్డి, రవి, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, ఎడమ కంటి రామేశ్వర్‌రెడ్డి, రాజు, బక్కన్న, ఇద్దరీస్, ఇంతియాజ్, ఎస్ఐ జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీవర్గీకరణ ఉద్యమానికి 20ఏళ్లు



**ఆత్మకూరు,ఆగస్టు06,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ ఉద్యమ బాట పట్టి నేటికి 20ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మాదిగ జాతి హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసి నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఎమార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బాషపోగుల దరగయ్యపై ప్రత్యేక కథనం...నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని అమలాపురం గ్రామంలో దళిత సామాజిక వర్గంలో జన్మించి ఉన్నత చదువులు చదివి నేడు తమ జాతి కోసం ఉద్యమ బాట పట్టి గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఎమార్పీఎస్ వ్యవస్థపకులు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపును పాటిస్తూ నేటికి ఉద్యమాలు చేస్తూ మాదిగల హక్కుల సాధనకై అలుపెరగని పోరాటంను కొనసాగించారు. గ్రామీణ ప్రాంతాలలో అందరిని చైతన్య పరుస్తూ హక్కులు సాధించుకుంటే తమ జీవితాలు బాగుపడుతాయంటూ ఎమార్పీఎస ఉద్యమంను గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో పెద్దఎత్తున్న చైతన్యం చేసే విదంగా ముందుకు వెళ్తూన్నారు. ఎన్నో సంవత్సారాల నుంచి ఎదురు చూస్తున్న తమ ఆశయాలు ఉద్యమాల ద్వార నేరవేరింది. ఎమార్పీఎస జెండాను ఆవిష్కరణ చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో వాడవాడల మాదిగ జాతికి నేను ఉనాన్నంటు భరోసా కల్పించి అన్ని విదాలుగా సామాజిక వర్గాలతో సోదరబావంతో అటు రాజకీయంగా ఉద్యమ నేతగా ఎమార్పీఎస్‌లో తన కంటు ఒ ప్రత్యేక స్థానంను భాషపోగు దరగయ్య సంపాదించుకున్నారని చెప్పవచ్చు. నా 20ఏళ్ల ఉద్యమ బాటలో నన్ను ఉద్యమానికి ఆదర్శంగా నిలచిన ఎమార్పీఎస్ జాతీయ అధ్యక్షులు చిలుక రాబిసన్ రాజును ఆదర్శంగా తీసుకోని ఆయన బాటలో ఎమార్పీఎస జెండాను పట్టి మాదిగ జాతి కోసం న్యాయమైన పోరాటంను కొనసాగించారు. ఎస్సీ వర్గీకరణకు అన్ని విదాలుగా సహకరించిన ఎమార్పీఎస్ వ్యవస్థపకుడు మంద కృష్ణ మాదిగ, దేశ ప్రధాని నరేంద్ర మోది, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి ఎమార్పీఎస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 78వ అగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించండి



**నంద్యాల, అగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లాలో ఈ నెల 15వ తేదిన ప్రభుత్వ డిగ్రీ కాలేజి మైదానములో పంద్రాగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా పెద్ద ఎత్తున నిర్వహించిచాలని జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టరు సిజవిష్ణుచరణ అదేశించారు.మంగలవారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెనప్స్ హాలుల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లపై అదికిగరులుతో సమీక్ష నిర్వమించారు. ఈ సందర్భవముగా జేసి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలనుఘన ంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే ప్రత్యేకె శ్రద్ధం తీసుకోవాలని సంబందిత అధికారులను అదేశించారు. ప్రజలందరితలో దేశభక్తి భావాలు పెంపొందించేలా స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను చేయాలన్నారు. కళాశాల మైదానాన్ని అకర్శణీయమైన రీతిలో తీర్చిదిద్దేంఉదకు చర్యలు తీసుకోవాలని అర్అండ్‌బి ఉద్యావన శాఖ అధికారులను అదేశించారు. జాతీయ పతాక అవిష్కరణ సాయుద దళాల మార్చ్ ఫాస్ట్ వేదిక బ్యాక్ డ్రాప్ విఐపి సిటింగ్ తదితర ఏర్పాట్లనై ప్రత్యేక చొరవ చూపాలని అర్డిఓ పోలీసు అధికారులను అదేశించారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఈఓ.ట్రుటెబల్ అదికారులను జుపి అదేశించారు. వ్యవసాయం డిర్డిఏ హౌసింగ వైద్యం డ్వామా వ్యసాయా అనుబంద రంగాలు ,సంక్షేమ శాఖలు అబివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసి శకటాల ప్రదర్శనతో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ అకర్శనీయంగా అందరినీ అకట్టుకునేలా ఉండాలన్నారు.అలాగే అయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు వేడుకల నిర్వమణకు సంబందించిన విధులను చివరి వరుకు వు8ండకుండా ముందస్తుగా పూర్తి చేసుకోవాలని జేసి సూచించారు. జిల్లా అబివృద్దిపై సందేశ బుక్‌లెట్‌ను సిద్దం చేయాలనా న్నరు, స్వాతంత్ర సమరయోదులకు జిల్లా ప్రజాప్రతినిదులకు అదికారులకు వేర్వేరుగా సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని అర్డిఓకు సూచించారు. అహ్వాన పత్రికలను ప్రొటోకాల్ ప్రకారము ముందస్తుగనే పంపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకుప్రసంశా ప త్రాలు జారీకి జాబితాను సిద్దం చేయాలిన అర్డిఓను అదేశించారు. ఈసమావేశంలో అడిషనల్ ఎయస్‌పి ప్రవీన్‌కుమారు,. అర్‌డిఓ పద్మజ, అర్డిఓ మల్లికార్జునరెడ్డి తదితర జిల్లాఅదికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా - మాజీ ఎమ్మెల్యే శిల్పా




**వెలుగోడు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** వైసీపీ కార్యకర్తలకు అన్ని వేళల అండగా ఉంటానని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు సేవచేయడమే తన కర్తవ్యమని తెలిపారు. కార్యకర్తలకు ఏ ఆపదన వచ్చినా తనను సంప్రదించాలని పేర్కొన్నారు. అధైర్యపడవద్దని అండగా ఉంటానని చెప్పారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల సీఐగా రమేష్‌బాబు బాధ్యతల స్వీకరణ



**కొలిమిగుండ్ల, ఆగస్టు6, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ సీఐగా మద్దినేని రమేష్‌బాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆళ్లగడ్డ పట్టణ సీఐగా పనిచేస్తున్న రమేష్‌బాబును ఉన్నతాధికారులు కొలిమిగుండ్లకు బదిలీ చేయడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడమే తన ప్రధాన లక్ష్యమని సీఐ ఈ సందర్భంగా తెలియజేశారు. ఆయనకు కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## దుకాణాదారులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కర్నూలు మున్సిపల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** నగరంలో దుకాణాదారులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగర పాలక సంస్థ కమిషనరు పి వి రామలింగేశ్వర్ సూచించారు. మంగళవారం నగరంలో ప్రభుత్వ ఆసుపత్రి, జెఎన్ఆర్ నగర్, లక్ష్మినగర్ పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, అక్కడ జరుగుతున్న పారిశుద్ధ్య, పూడికతీత పనులను కమిషనరు అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కొందరు దుకాణాదారులు పరిసర ప్రాంతాలను అపరిశుభ్రంగా ఉంచుకోవడం గమనించిన కమిషనరు వారిపై అసహనం వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే దుకాణాన్ని సీజ్ చేయడంతో పాటు జరిమాన వంటి చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య పనులు శరవేగంగా జరుగుతున్నాయని ప్రతిప్రాంతంలో పూడికతీత పనులు జరిగేలా ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజరు నాగరాజు, ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రామాపురంలో వ్యక్తి ఆత్మహత్య



**అవుకు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని రామాపురం గ్రామం నందు బెల్లం చెన్నప్ప (44) మంగళవారం పేడ అలికే పౌడర్ తాగి ఆత్మహత్య చేసుకున్నారని ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యానికి బానిస అయి ప్రతిరోజు ఇంట్లో గొడవచేస్తు ఉండేవాడని మంగళవారం మధ్యాహ్నం ఆత్మహత్య చేసుకున్నారని ఆయన తెలిపారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఉపాధి కూలీలు వలసలు వెళ్లొద్దు..!



**పెద్దకడుబూరు,ఆగస్టు 6,ప్రభాతవార్త :** ఉపాధి కూలీలు దూర ప్రాంతాలకు వలసలు వెళ్లొద్దని సొంత గ్రామాల్లోనే ఉపాధి పనులకు వెళితే రోజుకు రూ.300లు దాకా వేతనాలు అందుతాయని ఎన్ఆర్ఈజిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో సచివాలయం నందు ఉపాధి కూలీలకు పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి పనులను ప్రారంభించడం జరుగుతుందని జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరూ కొలతల ప్రకారం పనులు చేస్తే ఒక్కొక్కరికి రోజుకు రూ.300లు దాక వేతనాలు అందుతాయని అలాంటప్పుడు దూర ప్రాంతాలకు వలసలు వెళ్లవలసిన అవసరం లేదన్నారు. ఏ గ్రామంలోనైనా ఉపాధి పనులు పెట్టకపోతే ఏపిఓ,ఫీల్డ్ అసిస్టెంట్‌లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి కూలీలతో పాటు రైతులకు కూడా ఐదు ఎకరాలలోపు ఉన్న వారికి పండ్లతోటలు పెంచుకోవడానికి ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని వ్యవసాయ కూలీలు,రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జనార్ధన్,ఏపిఓ ఖాదర్ భాషా,వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతు కోలుకోలేక మృతి



**జూపాడుబంగ్లా,ఆగస్టు 6,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గొల్లపేట వీధిలో నివాసం ఉంటున్న బొరుగుల వెంకటసుబ్బయ్య అప్పుల బాధ తాళలేక సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు 108లో నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. బొరుగుల వెంకటసుబ్బయ్య తనకు వున్న పొలంతో పాటు మరి కొంత పొలం కౌలుకు తీసుకున్నాడు. అయితే గత మూడు సంవత్సరాలుగా వర్షాలు పడడక పోవడంతో దాదాపు రూ ఆరు లక్షల వరకు చేరుకుంది. కౌలు డబ్బులు అటు పెట్టుబడికి తెచ్చిన అప్పులు తడిసి మోపెడు కావడంతో ఈ అఘాయిత్యానికి పాల్పడిపట్లుగా వారు తెలిపారు. మృతుని భార్య బొరుగుల ఓబులమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ. ఎస్.లక్ష్మినారాయణ కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లుగా ఆయన తెలిపారు.

## నూతన తహశీల్దార్‌కు ఘన సత్కారం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు06,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం శ్రీశైలం మండలం నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.వి.శ్రీనివాసులును శ్రీశైలం మండలం బిజెపి మండల ఆధ్యక్షులు మాయాలూరి వేంకటేశ్వర్లు ఆధ్వార్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారు తహవీల్దార్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ మండలంలోని సమస్యలను ఏమైన ఉంటే తమ దృష్టికి తీసుకువస్తామని వాటిని పరిస్కరించే దిశగా పనిచేయాలని కొరారు.తమ పార్టి సహయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు.